Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, మే 23, 2026 | సంపుటి - 20 | సంచిక 244 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## పెరుగుతున్న ఎండల తీవ్రత

వడదెబ్బతో భూపాల పల్లిలో నలుగురు మృతి



వరంగల్ : తెలంగాణలో ఎండలు రోజురోజుకీ మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నిప్పులకొలిమిలా మారింది. భూపాలపల్లిలో వడదెబ్బతో ఒక్కరోజే నలుగురు మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. రేగొండ మండలం భాగిర్తిపేటకు చెందిన యాకూబ్(45), మొగుళ్లపల్లి మండలం పోతుగల్లుకు చెందిన సక్కమ్మ(59) 2లో



2

## వివాదంగా త్రిభాషా విధానం

**మూడు భాషలు తప్పనిసరి చేయడంపై సవాల్**

**సుప్రీంలో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు**

న్యూఢిల్లీ : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తొమ్మిదో తరగతి విద్యార్థులకు మూడు భాషల బోధనను తప్పనిసరి చేస్తూ తీసుకువచ్చిన నూతన విద్యా విధానం ఇప్పుడు న్యాయ వివాదానికి దారితీసింది.

## పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

- మిగతా వారికి కూడా ఈప్రయోజనం అందవద్దా
- కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను
- ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా
- ఐఎఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు 2లో



2

## ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

**బిఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం**

**మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక**

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు

# ఊతమివ్వాలి

**వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి**

సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు

బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన

రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బ్యాంకులు భాగస్వాములు కావాలి




**తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.**

హైదరాబాద్ : గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో క్రెడిట్–డిపాజిట్ నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయి. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణ మాఫీ తరువాయి 2లో




### భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ..

## రైతన్నలపై ఏదీ

భూ ఆక్రమణలపై ఎందుకు స్పందించడం లేదు

సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వానికి భూముల దోపడీ మీద ఉన్న శ్రద్ధ దేశానికి అన్నంపెట్టే రైతులపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రం లో అసైన్డ్ పట్టాలు ఆక్రమించాడని ఆరోపించారు. తరువాయి 2లో




### మలేషియాలో 6న తెలంగాణ

## ఆవిర్భావ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న కెటిఆర్**

**బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి**

హైదరాబాద్ : మలేషియా తెలంగాణ అసోసియేషన్, బీఆర్ఎస్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6 న కౌలాలంపూర్‌లో జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమ బ్రోచర్‌ను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జి .జగదీశ్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా కేసీఆర్ పేరును గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. 2లో



### తెలంగాణ విద్యా రంగంలో

## సంచలనం

విద్యా కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా

**విద్యారంగంలో అనేక మార్పులు సూచిస్తూ నివేదిక**

**అంతలోనే రాజీనామా చేయడంపై సర్వత్రా చర్చ**

హైదరాబాద్ : తెలంగాణ విద్యా రంగంలో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను ఈ కీలక బాధ్యతల్లో నియమించింది. అయితే, తన పదవికి నాలుగు నెలల ముందుగానే రాజీనామా లేఖను ప్రభుత్వానికి 2లో




### డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్‌లో

## రోల్ మోడల్‌గా తెలంగాణ

**పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'**

**ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్ ను అనుసంధానించేలా 'ఎకో సిస్టం'**

**'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్ : డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. దిఇన్సిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2లో

### ఎవరెస్ట్ పర్వాతారోహణలో

## విషాదం

**కిందకు వస్తున్న క్రమంలో ఇద్దరు భారతీయుల మృతి**




న్యూఢిల్లీ : ఎవరెస్ట్ పర్వత శిఖరంపై విషాదం చోటుసేసుకుంది. పర్వతారోహణ ముగించుకుని కిందకు దిగివస్తుండగా ఇద్దరు భారతీయులు ప్రాణాలు 2లో




### మావిగన్ పేరుతో

## మభ్యపెట్టే యత్నం

ఐదేళ్లలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్

గొడ్డలి పార్టీ నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

కర్నూలు : మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్లలో అమరావతిని నాశనం చేయడమే కాకుండా.. ప్రస్తుతం మావిగన్ పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. శుక్రవారం తుగ్గలి మండలం జొన్నగిరిలో టీడీపీ కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన వైకాపా.. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి 2లో



## అటవీశాఖకు టార్గెట్ విధించిన డిప్యూటి సిఎం

అమరావతి : అటవీ శాఖ ఆధ్వర్యంలో 2.5 కోట్ల విత్తన బంతులను పంపిణీ చేయాలని అధికారులను ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. వీటి తయారీ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని అన్నారు. అందుకు అన్ని వర్గాల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖపై పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ నెలలో నిర్వహించనున్న విత్తన బంతుల (సీడ్ బాల్స్) తయారీ కార్యక్రమంపై అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు.

తరువాయి 2లో




### విశాఖలో హోంగార్డు

## ఆరోగ్య బీమా సహాయ కేంద్రం

తొలిసారిగా ఏర్పాటు చేసిన ఎపి ప్రభుత్వం

లాంఛనంగా ప్రారంభించిన హోంమంత్రి అనిత

విశాఖపట్నం : విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. దేశంలోనే మొదటిసారిగా హోంగార్డులకు ప్రత్యేక ఆరోగ్య బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తోంది. సుమారు రూ.33 లక్షల వరకు బీమా కవరేజ్‌ను పొందవచ్చు. హోం మంత్రి అనిత ప్రోత్సాహంతో మొదటి విడతగా 975 మంది హోంగార్డులకు ఆరోగ్య బీమాను అందించనున్నారు. ఈ బీమా పథకం కింద భర్త, భార్య, ఇద్దరు పిల్లల వరకు కవరేజ్ ఉంటుంది. తరువాయి 2లో

# పెరుగుతున్న ఎండల తీవ్రత

చిట్యాల మండలం చల్లగరిగెకు చెందిన పోషయ్య, కాటారం మండలం శంకరంపల్లికి చెందిన సమ్మక్క(65) వడదెబ్బ బారినపడి ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఒక్కరోజే 22 మంది వడదెబ్బతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొమ్మిది మంది వడదెబ్బ బారినపడి మరణించడం ఆందోళన కలిగిస్తోంది. భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నం సమయంలో బయటకు రావడానికి కూడా ప్రజలు భయపడుతున్నారు. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ మరణాలు కూడా పెరుగుతున్నాయి. తీవ్రమైన ఎండలతో చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పనులు చేసే కార్మికులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్ల వంటి ద్రవాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

# భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ

శంషాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరులు 90 ఎకరాల సీలింగ్ భూమిని తహసీల్దార్, కలెక్టర్ స్థాయిలో ఉత్తర్వులు ఇచ్చి వేల కోట్ల భూమిని దోపిడీ ఎలా చేశారో ఏసీబీ దాడిలో దొరికారు. అయినా కూడా ఇలాంటి వాటిపై రేవంత్ రెడ్డి దృష్టి పెట్టడని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టక రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ధాన్యం కొనుగోళ్లపై చేపట్టిన సమీక్ష తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. డబ్బు సంచుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యం సంచుల సేకరణలో లేదని మండిపడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా వడ్లు కొనక 45 రోజుల్లో 10 మంది చనిపోతే ఒక్కరు కూడా చనిపోలేదని సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సిగ్గు లేకుండా అబద్ధాలు ఆడుతున్నారు. మంత్రి సొంత జిల్లాలో మహ్మద్ నసీరుద్దీన్ అనే రైతుల ధాన్యం రాశిపైనే మృతి చెందాడన్నారు. జనగామ జిల్లా ఏనెబావిలో కాంటాలు పెట్టడంలేదని కాంగ్రెస్ కార్యకర్తలే ఆందోళన చేరన్నారు. ఇనేక సంఘటనలు జరిగాయన్నారు. ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి, ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు. రాష్ట్రంలో ఇప్పటివరకు 35? ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు. కానీ రేవంత్ రెడ్డి, అతని మంత్రులు 80? కొనుగోలు చేశామని అబద్దాలు చెప్తున్నారని మండిపడ్డారు. రైతుల ఇబ్బందుల మీద అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఊరికైనా పోదాం.. ఎక్కడన్నా మీరు చెప్పినట్లు 80 శాతం పంట కొనుగోళ్లు చేశారని నిరూపిస్తే మేము ఏ శిక్షకైనా సిద్ధమని రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్ విసిరారు. రేవంత్‌లో అగౌరవంగా మాట్లాడే భాష తనకు రాదన్నారు.

# ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని ఎలాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# మలేషియాలో 6న తెలంగాణ ఆవిర్బావ వేడుకలు

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ లేని లోటు రెండున్నర ఏండ్లుగా కనిపిస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేక పోతుందని, కేసీఆర్ ఇచ్చిన పథకాలనూ ఇవ్వలేక పోతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయామని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అమెరికా దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో గతంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డల్లాస్‌లో జరిగాయని వివరించారు. దేశంలో బీజేపీ పాలనలో చిన్న పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలపై అఘాయిత్యాలు చేస్తున్న నిందితులను పట్టుకునే శక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ త్వరంలో ప్రారంభమవుతుందని, రైతులకు విత్తనాలు ,ఎరువులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి పాత గురువు, చీకటి గురువు చెప్పినట్లు రైతులను వ్యవసాయానికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు .రైతాంగాన్ని ముంచి వ్యవసాయ సబ్సిడీలు దోచుకోవాలనే ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఏం జరిగిన ట్వీట్ చేసే రాహుల్ గాంధీ తెలంగాణలో మైనర్ బాలిక ఘటన పై ఎందుకు ట్వీట్ చేయ లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రజలకు , మహిళలకు శ్రీరామ రక్ష అని అన్నారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ ప్రెసిడెంట్ మహేష్ బిగాల, మైటా ప్రెసిడెంట్ తిరుపతి,ఉమెన్స్ వింగ్ సుప్రియ, బీఆర్ఎస్ మలేసియా ప్రెసిడెంట్ చిట్టీ బాబు, శివ, రాష్ట్ర నాయకులు నరసింహ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, పడాల సతీష్, రవి యాదవ్ పాల్గొన్నారు.

# ఎవరెస్ట్ పర్వాతారోహణలో విషాదం

కోల్పోయినట్టు నేపాల్ అధికారులు ప్రకటించారు. మృతులను అరుణ్‌కుమార్ తివారీ, సందీప్ అరేగా గుర్తించారు. ఎవరెస్ట్ శిఖరం దిగుతుండగా సందీప్ అరే తీవ్రంగా అలసిపోయారని, ఆయనను కాపాడేందుకు గైడ్స్ ప్రయత్నించినప్పటికీ ప్రాణాలను కాపాడలేకపోయారని ఎక్స్‌పెడిషన్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ సెక్రటరీ జనరల్ రిషి భండారి తెలిపారు. గురువారం సాయంత్రం 5.30 గంటల సమయంలోనే మరో పర్యతారోకుడు అరుణ్ తివారీ కూడా ఎవరెస్ట్ నుంచి కిందకు దిగుతూ హిల్లరీ స్టెప్ వద్ద తీవ్రంగా అలసిపోవడంతో నలుగురు గైడ్స్ ఆయనకు సాయం చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని చెప్పారు. క్యాంప్-2 వద్ద ఆయన కన్నుమూసినట్టు వివరించారు. ఎవరెస్ట్ శిఖరాన్ని గత బుధవారంనాడు విజయవంతంగా 274 మంది అధిరోహించారు. ఒకోరోజు అత్యధిక సంఖ్యలో ఎవరెస్ట్ అధిరోహించిన బృందంగా కూడా వీరు రికార్డు నెలకొల్పారు. ఇందులో సందీప్ అరే కూడా అన్నారు. అయితే పర్వతం నుంచి కిందకు దిగుతుండగా సందీప్ అరే మృతిచెందగా, గురవారంనాడు మరో బృందం ఎవరెస్ట్ శిఖరం చేరుకుంది. అందులో అరుణ్ తివారీ ఉన్నారు. పర్వతం దిగివస్తుండగా ఆయన మృతి చెందారు

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణ సంస్కృతి తిరిగి పునరుద్ధరించబడింది.ప్రభుత్వ నిర్ణయాల వల్ల బ్యాంకులలో వ్యవసాయ నిరర్ధక ఆస్తులు 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణలో ఉద్యానవన రంగంతో పాటు ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఈ రంగాలకు బ్యాంకులు పెద్దపీట వేయాలి. పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోల నిర్మాణానికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇవ్వాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తగిన ఆర్థిక మద్దతు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించేందుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు గానూ ప్రభుత్వం రూ.147.91 కోట్ల బ్జడెట్‌ను కేటాయించింది. కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంట రుణాలు అందేలా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి. వీటితో పాటూ పర్యావరణ హితమైన సోలార్ వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ పద్ధతులకు రుణ సదుపాయాన్ని గణనీయంగా పెంచాలని మంత్రి తెలిపారు.

# మావిగన్ పేరుతో మభ్యపెట్టే యత్నం

ఓర్వలేక పోతున్నారన్నారు. గొడ్డలి పార్టీ నాయకుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత తెదేపా శ్రేణులపై ఉందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలని పార్టీ నేతలకు మంత్రి సూచించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి పెట్టుబడి పెట్టాలంటే ఎవరు రాలేని పరిస్థితి ఉండేదని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. ఇప్పుడు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు పోటీపడి ముందుకు వస్తున్నారన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే మైనింగ్ శాఖలో రూ. 4 వేల కోట్లు అధికంగా రాబడి వచ్చిందని తెలిపారు. చంద్రబాబు నాయుడు పరిపాలన విధానాన్ని చూసి భారత దేశంలో వచ్చిన పెట్టుబడులలో 25 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. జొన్నగిరిలో జియో మైసూర్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థ.. బంగారు శుద్ధి, ఉత్పత్తికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యంత్ర సామాగ్రిని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఒకటన్ను ముడి సరుకు నుంచి ఒక గ్రాము బంగారం వస్తుందన్నారు. ప్రస్తుతం 300 మీటర్ల వరకు తవ్వారని... భవిష్యత్తులో రెండు కిలోమీటర్ల వరకు తవ్వకాలు జరుపనున్నట్లు చెప్పారు. దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు ఇది అని అన్నారు. అనంతపురం జిల్లా రామగిరి ప్రాంతంలో కూడా గోల్డ్ మైన్స్‌ను గుర్తించినట్లు తెలిపారు. బీచ్ శాండ్ ద్వారా ఖనిజ సంపదను గుర్తించడం జరిగిందన్నారు. గ్రానైట్, క్వార్ట్జ్‌కు బాగా డిమాండ్ ఉందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో మైనింగ్ దోపిడీ జరిపి జేబులు నింపుకున్నారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ పరిశ్రమను వచ్చే నెల 27న సీఎం చంద్రబాబు ప్రారంభోత్సవం చేస్తారని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ తుగ్గలి నాగేంద్ర, నాయకులు సాంబశివారెడ్డి మనోహర్ చౌదరి, పురుషోత్తం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

న్యూఢిల్లీ : రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమిలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్నీ' కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమిలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమిలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఇక, ఈ కేసులో సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వానికి, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

# తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

సమర్పించడం రాష్ట్ర రాజకీయ, విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ విద్యా రంగంపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన అనంతరం ఆకునూరి మురళి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.విద్యా సంస్కరణల నివేదిక పూర్తి కావడంతో తన బాధ్యత ముగిసిందని పేర్కొంటూ, తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించారు. విద్యా సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన తొలి విద్యా కమిషన్ చైర్మనే ఇలా అర్ధాంతరంగా తప్పుకోవడంతో, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానాలు, నూతన విద్యా చట్టాల రూపకల్పన ఏ మలుపు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది.ఇంకా నాలుగు నెలల పదవీ కాలం మిగిలి ఉండగానే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ.. తన రాజీనామా విషయమై సీఎం కార్యదర్శికి కూడా ముందస్తు సమాచారం పంపారు. ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన కొన్ని సిఫార్సులు తీవ్ర వివాదానికి దారితీశాయి. ముఖ్యంగా రాష్ట్రంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు మార్కెట్ ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి 'హేతుబద్ధీకరించాలని' కమిషన్ చేసిన వ్యాఖ్యలపై ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమన్నాయి. దీనికి తోడు ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేసి, ఇంటర్ విద్యను కూడా పాఠశాల విద్యలోనే విలీనం చేయాలనే ఆలోచనలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ సిఫార్సులపై ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలతో పాటు ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. ఏసీ రూమ్‌లలో కూర్చుని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియకుండా ఇలాంటి నివేదికలు ఇచ్చారంటూ ప్రతిపక్ష నేతలు కమిషన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయికి ధీటుగా మార్చాలనే పట్టుదలతో ఉండే ఆకునూరి మురళి.. గతంలో ఏపీ విద్యాశాఖలోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. అయితే తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సుల చుట్టూ ముసిరిన రాజకీయ జగడం, ఉపాధ్యాయ లోకం నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకత, అంతర్గత ఒత్తిళ్ల వల్లే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

# డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ-డ్గి÷న్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్స్ట్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల ÷నాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిఎ÷-టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం÷నాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా... 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్ ? ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణం

## ఆయిల్ మార్కెట్‌లో ప్రమాదకరమైన 'రెడ్ జోన్'

న్యూఢిల్లీ,మే22 : పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ ఆయిల్ మార్కెట్ త్వరలో తీవ్ర ప్రమాదకరమైన 'రెడ్ జోన్'లోకి ప్రవేశిస్తుందని ఇంటర్‌నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ ఫాతిహ్ బిరోల్ హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, వేసవి కాలంలో పెరగనున్న డిమాండ్ కారణంగా క్రూడ్ ఆయిల్ సప్లై స్తంభించి.. ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఆయిల్ సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్, గ్యాస్ కొరత ఏర్పడ్డ సంగతి తెలిసిందే. రోజు రోజుకు సమస్య తీవ్రతరం అవుతోంది. యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఆయిల్, గ్యాస్ ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. అంతేకాదు.. ప్రపంచ వ్యాప్తంగా 20 శాతం నౌకలు ఆయిల్, గ్యాస్ రవాణా చేసే హోర్ముజ్ జలసంధి కూడా మూతపడింది. అమెరికా-ఇరాన్ యుద్ధం, హోర్ముజ్ జలసంధి మూత పడటం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో ప్రతీరోజూ 13 నుంచి 14 మిలియన్ బ్యారెళ్ల క్రూడ్ ఆయిల్ సప్లై నిలిచిపోయిందని ఇంటర్ నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ ఫాతిహ్ బిరోల్ తెలిపారు. ాహోర్ముజ్‌ను మళ్లీ తెరవకపోవటం.. నౌకలు ప్రయాణించడానికి ప్రత్యామ్నాయ దారులు లేకపోవటంతో సప్లై మరింత దారుణంగా పడిపోయిందని బిరోల్ అన్నారు. సప్లై నిలిచిపోవటం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆయిల్ నిల్వలు వేగంగా కరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి నెలలో ఐఈఏ, 32 సభ్య దేశాలు కలిసి మార్కెట్లోకి విడుదల చేసిన రికార్డు స్థాయి 400 మిలియన్ బ్యారెళ్ల అత్యవసర చమురు నిల్వలు కూడా పూర్తిగా హరించుకుపోయాయని ఆయన పేర్కొన్నారు.

# వివాదంగా త్రిభాషా విధానం

బోర్డు తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తరపున దాఖలైన ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది.ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ప్రస్తావించారు. విద్యా సంవత్సరం మధ్యలో అకస్మాత్తుగా తొమ్మిదో తరగతి నుంచి మూడు భాషలను తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులపై తీవ్రమైన మానసిక, విద్యాపరమైన భారం పడుతుందని రోహత్గి కోర్టుకు వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా విధానానికి ఇది పూర్తిగా భిన్నంగా ఉందని, దీనివల్ల అటు విద్యార్థుల్లో, ఇటు విద్యాసంస్థల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై త్వరితగతిన విచారణ జరపాలని ఆయన ధర్మాసనాన్ని అభ్యర్థించారు. జాతీయ విద్యా విధానం (ఔఇఖ) సిఫార్సుల మేరకు సీబీఎస్ఈ విద్యా చట్రంలో మార్పులు చేస్తూ,9, 10 తరగతుల్లో విద్యార్థులు కచ్చితంగా మూడు భాషలను అందులో రెండు భారతీయ భాషలను చదవాలనే నిబంధనను తీసుకు వచ్చింది. అయితే, తగిన ముందస్తు ప్రణాళిక లేకుండా, కోర్సుల మధ్యలో ఈ నిబంధనను రుద్దడం సమంజసం కాదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ వాదనలను పరిశీలించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం, ఈ పిటిషన్‌పై వచ్చే వారం సమగ్ర విచారణ జరిపేందుకు అంగీకారం తెలిపింది. ఈ విచారణపై దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ పాఠశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉత్కంఠ నెలకొంది.

# విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం

ఈ సందర్భంగా హోం మినిస్టర్ అనిత మాట్లాడుతూ.. పోలీసు వారికి వర్తించే ఆరోగ్య భద్రత.. హోంగార్డులకు వర్తించకపోవడం, వారి వేతనాలు తక్కువగా ఉండటం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ప్రతి ఏడాది రూ.3 లక్షల నుంచి రూ.33 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. దీని ద్వారా సుమారు 3,140 మంది లబ్ది పొందనున్నారని తెలిపారు. హోంగార్డుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పూర్తి ఉచితంగా ఈ బీమా సదుపాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. విధుల్లో మరణించిన హోంగార్డుల కుటుంబాలకు తిరిగి ఉద్యోగం కల్పించే పరిస్థితి లేనందున.. ఆ కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా ఈ ఆరోగ్య బీమా ఎంతో సహాయపడుతుందని హోం మంత్రి అనిత వివరించారు.

# అటవీశాఖకు టార్గెట్ విధించిన డిప్యూటీ సిఎం

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాకాల సీజన్‌ను పూర్తిగా వినియోగించుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.జులై, ఆగస్టు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా విత్తన బంతులను విస్తారంగా చల్లడానికి అటవీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఇందుకోసం మూడు రకాల ప్రత్యేక పద్ధతులను ఉపయోగించాలని సూచించారు. నేరుగా చల్లడం, అత్యాధునిక డ్రోన్ సాంకేతికతను వినియోగించడం, చేతులతో నాటడం చేయాలని ఆయన పేర్కొన్నారు. అడవుల్లో జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం, స్వచ్ఛమైన, పచ్చని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడం ఈ హరిత ఉద్యమ ప్రధాన లక్ష్యమని పవన్ చెప్పుకొచ్చారు. విత్తనం చల్లే ప్రతి విత్తన బంతి.. మన భవిష్యత్తుకు ఇచ్చే ఒక నమ్మకమైన హామీగా మారాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాబోయే తరాల కోసం ఆంధ్రప్రదేశ్‌ను మరింత పచ్చగా, ఆరోగ్యకరంగా, సుస్థిరంగా మార్చేందుకు మనమంతా చేతులు కలపాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# నీట్ పేపర్ లీకేజీలో దర్యాప్తు ముమ్మరం

## లాతూర్‌కు చెందిన డాక్టర్ అరెస్ట్

ముంబయి,మే22 : లీకైన నీట్ గెస్ పేపర్‌ను కొనుగోలు చేసిన ఒక డాక్టర్‌ను సీబీఐ అదుపులోకి తీసుకున్నది. ఆయన ఆసుపత్రిలో ప్రత్యేక క్లాసులు నిర్వహించి నీట్ గెస్ పేపర్ లీక్ చేయడంపై ప్రశ్నిస్తున్నది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన పీడియాట్రిషియన్ డాక్టర్ మనోజ్ శిరూరేకు ఇప్పటికే అరెస్టయిన ఎన్టీఏ కమిటీలో సభ్యుడైన పూణెళికు చెందిన ప్రొఫెసర్ పీవీ కులకర్ణి, ఆర్‌సీసీ క్లాసెస్ డైరెక్టర్ శివరాజ్ మోటెగావ్‌కర్‌తో పరిచయం ఉన్నది. ఈ నేపథ్యంలో తన మేనల్లుడు, మేనకోడలు కోసం నీట్ గెస్ పేపర్‌ను ఆయన కొనుగోలు చేసినట్లు సీబీఐ దర్యాప్తులో తేలింది. దీంతో గురువారం లాతూర్‌లో డాక్టర్ మనోజ్‌ను సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పూణెళిలోని తమ కార్యాలయానికి తరలించి ప్రశ్నిస్తున్నారు. ఆ తర్వాత ఢిల్లీకి తీసుకెళ్లి ఆయన అరెస్ట్‌ను ప్రకటించనున్నారు. కాగా, నీట్ పరీక్షకు కొన్ని రోజుల ముందు డాక్టర్ మనోజ్‌కు చెందిన లాతూర్‌లోని ఆసుపత్రిలో పీవీ కులకర్ణి ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు సీబీఐ తెలిపింది. ఆర్‌సీసీ క్లాసెస్ డైరెక్టర్ శివరాజ్ కుమారుడు కూడా ఈ క్లాస్‌లకు హాజరైనట్లు పేర్కొంది. ఈ ఆసుపత్రిలోనే నీట్ గెస్ పేర్ లీకైనట్లు సీబీఐ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో శివరాజ్ కుమారుడు, డాక్టర్ మనోజ్ మేనకోడలు, మేనల్లుడిని కూడా సీబీఐ అధికారులు విడివిడిగా ప్రశ్నించారు. మరోవైపు నీట్ పరీక్షకు ముందు కుమార్తె కోసం లీకైన ప్రశ్నాపత్రాన్ని రూ. 5 లక్షలకు కొనుగోలు చేసినట్లు భావురావు కదమ్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నాందేడ్‌లోని ఆ నివాసంపై సీబీఐ రైడ్ చేసింది. సుమారు ఎనిమిది గంటల పాటు జరిగిన సోదాల్లో కీలక పత్రాలను సీబీఐ అధికారులు పరిశీలించారు. భావురావు కుటుంబ సభ్యులను కూడా ప్రశ్నించారు.

శనివారం
23-05-2026

క్రైమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

epaper.thecrimenews.in



# ప్లాస్టిక్ రహితమైదానాలుగా తీర్చిదిద్దాలి

## ఘనంగా యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ కార్యక్రమం

హైదరాబాద్,మే22 : రాష్ట్రంలో అన్ని క్రీడా మైదానాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తుందని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 'స్పోర్ట్స్ అండ్ యూత్ వారోత్సవాలు' కార్యక్రమాల్లో రాష్ట్రవ్యాప్తంగా ' సర్వ్ అండ్ సపోర్ట్- యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో యువజన మరియు క్రీడాశాఖ ఆధ్వర్యంలో అన్ని స్టేడియాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. రాష్ట్ర స్థాయి ప్రధాన ఉత్సవాలు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, యువత, క్రీడాకారులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జంట నగరాల్లోని జీఎంసీబీ స్టేడియం, కేవీబీఆర్ ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, జింఖానా గ్రౌండ్స్, సైక్లింగ్ వెలోడ్రోమ్ స్టేడియంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఎల్బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోనీ బాలాదేవిలు హాజరైనారు. ఈ సందర్భంగా చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, క్రీడాకారులు వారి తల్లిదండ్రులు కోచులు సిబ్బంది మైదానాలను ప్లే ఫీల్డ్ లను పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్ని స్టేడియాలను ఎ÷-లాస్టిక్ రహిత మైదానాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా యువజన క్రీడ వారోత్సవాలు నిర్వహిస్తూ, ప్రజల అభిప్రాయాన్ని క్రోడీకరించి క్రీడలు మరియు యువజన అభివృద్ధికి ప్రణాళిక బద్ధమైన కృషి చేస్తుందని ఆయన అన్నారు.ౖ÷లంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ. సోనీ బాలాదేవి, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ అండ్ యూత్ వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

# కిడ్నీ మార్పిడి చికిత్సల్లో నిమ్స్ ఘనత

### వైద్య బృందాన్ని అభినందించిన సిఎం రేవంత్

హైదరాబాద్,మే22 : కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఔఎఓ÷ూ) కిడ్నీ మార్పిడి చికిత్సలో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటివరకు 2,000 కిడ్నీ ట్రాన్స్ఎ÷-లాంట్స్ పూర్తి చేసింది. కిడ్నీ మార్పిడిలో దక్షిణ భారత దేశంలో నిమ్స్ నంబర్ వన్‌గా నిలిచింది. దేశంలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో లూథియానా క్రిస్టియన్ కాలేజీలో ఉండగా.. నిమ్స్ మూడో స్థానంలో నిలిచింది. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ 2,000 మందిలో 1,900 మంది అంటే 95? మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవటం విశేషం. 2023 జనవరి నుంచి గడిచిన మూడేళ్ల నాలుగు నెలల్లోనే.. 500 కిడ్నీ మార్పిడిలు చేసి నిమ్స్ రికార్డు నెలకొల్పింది.

# కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

## రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ ప్రకటన

ముంబయి,మే22 : కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఆర్‌బీఐ ఏటా మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో చెల్లిస్తుంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఈ మొత్తం ఊరట కల్పించే అంశం. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డు డైరెక్టర్లు నిర్వహించిన 623వ సమావేశంలో డివిడెండ్ చెల్లింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఈ స్థాయిలో డివిడెండ్ చెల్లించడం ఇదే తొలిసారి. దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, భయాందోళనల ముప్పును సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశ, విదేశీ సెక్యూరిటీలపై వడ్డీ, సేవలపై రుసుములు, కమిషన్లు, విదేశీ మారకపు ద్రవ్యం లావాదేవీలపై లాభం, అనుబంధ సంస్థల నుంచి ప్రతిఫలం రూపేణ ఆర్‌బీఐకు ఆదాయం లభిస్తుంది. కరెన్సీ నోట్ల ముద్రణ, డిపాజిట్లు-రుణాలపై వడ్డీల చెల్లింపులు, సిబ్బంది జీతభత్యాలు-పింఛన్లు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, ఆకస్మిక పరిస్థితులు- తరుగుదలకు కేటాయింపులు వంటి వ్యయాలు ఉంటాయి. ఈ ఆదాయ, వ్యయాల మధ్య తేడానే మిగులు నిధులుగా వ్యవహరిస్తారు. ఈ మిగులు నిధులను కేంద్రానికి ఏటా బదిలీ చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో ఖజానాకు రూ.3.16 లక్షల కోట్లు సమకూరుతాయని బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది.

# అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

### లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి

### క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,మే22 : రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన 'రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ' ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి కమిటీ సభ్యులైన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి లోతుగా సమీక్షించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించనున్న బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని స్పష్టం చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు లీకేజీలను పూర్తిగా అరికట్టాలని, అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ముందస్తుగా నిర్దేశిరచుకున్న టైమ్ లైన్ ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయాన్ని పెంపొందించేందుకు శ్రమించాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. అనివార్య కారణాలవల్ల ఈ సమావేశానికి రానటువంటి వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను అధికారులను ఆదేశించారు . రాష్ట్ర క్యాబినెట్ గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. మే 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలు అమలులోకి రానున్నాయని అధికారులు ఈ సమావేశం లో మంత్రుల బృందానికి వివరించారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే పరిశ్రమల శాఖకు సంబంధించిన 'హిల్ట్ పాలసీ గైడ్‌లైన్స్' సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించిన ఉత్తర్వులు తక్షణమే వెలువడనున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ , పరిశ్రమలు, రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రెవెన్యూ, రవాణా తదితర కీలక శాఖలలో ప్రస్తుత వనరుల పురోగతి, రాబోయే రోజుల్లో సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై మంత్రుల బృందం అధికారులకు దిశా నిర్దేశర చేసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మైన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, రెవిన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్, టీజీఐఐసీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

### తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం

### దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు

### పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు

### విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు

### రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు వడ్డీ లేని రుణాలు

### బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్,మే22 : సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్,ౖ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా,ౖ÷నాన్స్ - ఎ÷-లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరియు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం-అభివృద్ధి రెండింటిని జోడెద్దుల్లగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు. నేడు ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధనరంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలోస్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మరియు ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సామాజిక భద్రత, బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏ రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువ దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు. ప్రజాప్రభుత్వం 2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పెద్ద కల. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2? గా ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతంతో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం ?2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం ?4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడంకూడా ప్,ధాన లక్ష్యాలుగా నిర్దేశిరచుకుని ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవల రంగాని అధిక అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. హిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీ యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నగరం మహిళలకు వ్యాపార రంగంలో, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల్లో ఎదగడానికి ఎన్నో అవకాశాలను ఇస్తోందని చెప్పారు. నగరంలోని మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో త్వరలోనే అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకువస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి వివిధ రంగాలను డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# ధాన్యం అన్‌లోడింగా వెంటనే చేయాలి

### బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆదేశం

ఆదిలాబాద్,మే22 : వరి ధాన్యం అన్ లోడింగ్ పక్రియను వేగవంతం చేయాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆదేశించారు. శుక్రవారం తాండూర్ మండల కేంద్రంలోని కార్తికేయ రైస్ మిల్లును తాండూర్ తహసీల్దార్ జ్యోత్స్న తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని అధికారులను కోరారు. గోదాములకు తరలించిన వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిలువ చేయాలని, తదుపరి ఆదేశాలు ప్రకారం తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట ఆర్ఐ బొలిశెట్టి పద్మజా, రెవిన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# 2000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్

### అరుదైన రికార్డ్ సాధించిన నిమ్స్

### అభినందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్,మే22 : నిమ్స్ హాస్పిటల్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. దేశంలో 2 వేల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసిన ప్రభుత్వ హాస్పిటల్‌గా రికార్డు సృష్టించింది. 1989లో నిమ్స్‌లో తొలి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా, తాజాగా 2000ల కిడ్నీ ట్రాన్స్ఎ÷-లాంట్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసినట్టు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప శుక్రవారం ప్రకటించారు. నిమ్స్ యూరాలజీ, నెఫ్రాలజీ విభాగం డాక్టర్లు, సిబ్బంది అద్భుతమైన పనితీరుతోనే ఈ అచీవ్‌మెంట్‌ను సాధించగలిగామని బీరప్ప తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిమ్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి బీరప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు 2000 మంది కిడ్నీ రోగులకు నూతన జీవితం ప్రసాదించిన నిమ్స్.. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద అండగా నిలిచింది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో దాదాపు 95 శాతం మంది రోగులు ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా పూర్తిగా ఉచితంగా చికిత్స పొందినట్లు బీరప్ప వెల్లడించారు. శస్త్రచికిత్స మాత్రమే కాకుండా, అవయవ మార్పిడి అనంతరం జీవితాంతం అవసరమయ్యే మందులను కూడా ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిమ్స్ యూరాలజీ విభాగం హెడ్, డాక్టర్ రాహుల్ రాజ్‌ను బీరప్ప అభినందించారు. యూరాలజీ విభాగం ఆధ్వర్యంలోనే ఈ ఘనత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. క్లిష్టమైన బహుళ రక్తనాళాల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు, చిన్నారుల్లో ట్రాన్స్ఎ÷-లాంట్లు, రీ-ట్రాన్స్‌ప్లాంట్లు వంటి సవాలుతో కూడిన ఆపరేషన్లను యూరాలజీ టీమ్ విజయవంతంగా నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో తొలి రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ కూడా నిమ్స్‌లోనే నిర్వహించడం విశేషం.నిమ్స్ వైద్య బృందం సాధించిన ఈ అరుదైన ఘనతపై ఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనూ అత్యాధునిక వైద్యం అందించగల సామర్థ్యం తెలంగాణకు ఉందని నిమ్స్ మళ్లీ మళ్లీ నిరూపిస్తోందన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో అవయవ మార్పిడి సేవలను మరింత విస్తరించి, పేదలకు ఉచితంగా అత్యాధునిక, ఖరీదైన వైద్య సేవలు అందిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఇటీవల గాంధీ హాస్పిటల్‌లో 6 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు అత్యాధునిక వసతులతో కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. అలాగే, సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్‌లో కూడా ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లను సైతం అందుబాటులోకి తీసుకొస్తు న్నామని మంత్రి వెల్లడించారు. దీంతో ప్రభుత్వ రంగంలోనే అత్యాధునిక అవయవ మార్పిడి సేవలు మరింత విస్తృతంగా అందుబాటులోకి వస్తాయన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అరటితోట దగ్ధం

జయశంకర్ భూపాలపల్లి,మే22 : చిట్యాల మండలం రామచంద్రాపురంలో అగ్ని ప్రమాదం సంభవించింది. 11కెవి విద్యుత్ వైర్లు తగిలి షార్ట్ సర్క్యూట్‌తో అరటి తోటలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు వ్యాపించి పంట మొత్తం దగ్ధమైంది. అగ్ని ప్రమాదం రైతు కుటుంబాన్ని రోడ్డున పడేసింది. ?సిరిపురం కుమారస్వామి అనే రైతుకు చెందిన 4 ఎకరాల అరటి తోట అగ్నికి ఆహుతైంది. దాదాపు రూ.10 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. చేతికి వచ్చే దశలో ఉన్న పంట కాలిపోవడంతో రైతు కన్నీరుమున్నీరవుతున్న పరిస్థితి. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నాడు.

# కోట్లల్లో డిప్యూటి కలెక్టర్ ఆస్తులు

### అక్రమ ఆస్తులపై ఎసిబి సోదాలు

హైదరాబాద్,మే22 : మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా గతంలో పని చేసిన వంశీ మోహన్ నివాసంలో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోని ఆయనకి సంబంధించిన 8 ఇళ్లపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు చేసి తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో వంశీ మోహన్‌కు సంబంధించి.. రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. అతడిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును అధికారులు నమోదు చేశారు. పెద్దఎత్తున ప్రభుత్వ ఆస్తులు కాజేసినట్లు వంశీ మోహన్‌పై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. శేరిలింగంపల్లితో పాటు పలు ప్రాంతాల్లో వంశీ మోహన్ ఆర్డీవోగా పనిచేశారు. అలాగే అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాల భూమిని ఆయన కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు భూమిని తన మామ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి.. దానిని రియల్టర్‌కు కట్టబెట్టినట్లు విమర్శలు వచ్చాయి. ఒక ఓ రియల్టర్ నుంచి 10 ప్లాట్లు గిఫ్ట్ డీడ్‌ను వంశీ మోహన్ తీసుకున్నట్లు కూడా ఈ సోదాల్లో ఏసీబీ గుర్తించినట్లు తెలుస్తుంది. ఈ ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో వంశీ మోహన్‌ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

# గోవధ నిషేధం చట్టాల పటిష్ట అమలు..

### అధికారులు సమన్వయంతో పనిచేయండి

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,మే22 : జిల్లాలో గోవధ నిషేధం, జంతు సంక్షేమ చట్టాలను పటిష్టంగా అమలు చేసేందుకు సమన్వయ శాఖల అధికారులు సమష్టిగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం రెడ్డిగూడెంలో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్, ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవధ నిషేధ చట్టాల అమలులో రెవెన్యూ, పోలీస్, పశు సంవర్ధక తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అక్రమ రవాణా, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా జంతు వధపై చట్టపరంగా చేయదగినవి, చేయకూడని అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆవులు, దూడలు, ఒంటెల వధ నిషేధమని, చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. లైసెన్సు లేని వధ శాలలో లేదా అనుమతి లేని ప్రదేశాల్లో పశువులను వధించకూడదని.. ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు యానిమల్స్ యాక్ట్-1960 లేదా సంబంధిత నియమ నిబంధనలను ఉల్లంఘించకూడదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. ఎం.హనుమంతరావు, ఆర్డీవో ఎ.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## వ్యవసాయం ఈజీ..
## ధాన్యం అమ్మడం కష్టం

తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు,తరలింపు ప్రహసనంగా మారింది. కల్లాల్లో రైతుల దీనస్థితి టీవీల్లో కనిపిస్తున్నా, పత్రికల్లో వార్తలుగా వస్తున్నా..ప్రభుత్వాల్లో చలనం కానరావడం లేదు. పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్న పాలకులకు సామన్య రైతుల వేదన కనిపించడం లేదు. ఎవరు పాలనలో ఉన్నా ఇదే దుస్థితి ఉంది. తమ హయాంలో గొప్పగా చేశామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ హాయంలోనూ ఇవే దృశ్యాలు కనిపించాయి. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం ప్రభుత్వాల బాధ్యత. లేదా ఏ పంటను కొంటారో చెప్పి అవే పంటలను పండించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కెసిఆర్ హయాంలో వరేస్తే ఉరే అంటూ చెప్పిన మాటలను అప్పుడే మర్చిపోతే ఎలా. దీనికి కెటిఆర్ సమాధానం చెప్పాలి. కానీ ప్రభుత్వంపై నిందలు మోపడం తప్ప గ్రామాలకు వెళ్లి, ప్రభుత్వాన్ని ఒప్పించి కొనుగోళ్లు చేయించే పాత్రను ప్రతిపక్షం తీసుకోవడం లేదు. ఇకపోతే ఇప్పుడేమో మంత్రులు చెప్పేదొకటి గ్రామాల్లో కనిపిస్తున్నదొకటి. వర్షాకాలం దగ్గర పడడంతో పాటు, అకాల వర్షాలతోనూ రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల కల్లాల్లో ధన్యం తడిసి కొట్టుకుపోయింది. రోజులతరబడి కొనుగోలు కేంద్రాల్లో రాత్రనక పగలనకా గోస పడుతున్నా.. అధికారులు కనికరిస్తలేరని అన్నదాతలు ఆవేదన చెందుతున్న తీరును ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ దేశంలో రైతులంటే అందిరికీ చులకనగా మారింది. ధాన్యం సేకరణపై ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. అయినా పరిస్థితిలో మార్పు రాలేదు. ధాన్యం కాంటా వేయడం లేదు. వేసిన ధాన్యం లారీలకు ఎక్కడం లేదు. లారీలకు ఎక్కేవరకు రైతులే కాపలాగా ఉండాల్సి వస్తోంది. ఆరుగాలం కష్టించి పండించిన పంటను అష్టకష్టాలు పడి కొనుగోలు కేంద్రాలకు తెస్తే రోజుల తరబడి వేచి చూసేలా చేయడం పాలకుల వైఫల్యం తప్ప మరోటి కాదు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పక్కా ప్రణాళిక లేకపోవడమే ఈ దుస్తితికి కారణం. ఇకపోతే తెచ్చిన ధాన్యం అకాల వర్షాలకు ఎక్కడ తడుస్తుందోనని ఆందోళన చెందుతున్నరు. మరోవైపు తాలు, తడిసిందన్న కారణాలతో రకరకాల కొర్రీలు పెడుతూ నిలుపు దోపిడీ చేస్తున్న తీరు ఏ గ్రామం వెళ్ళినా కనిపిస్తుంది. కొనుగోలు కేంద్రంలో యంత్రాల కోసం గొడవలు, సీరియల్ నంబర్, వంతుల పేరిట నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక పండిన ధాన్యం రోడ్డుపైన ఆరబెట్టేందుకు ఉదయం రోడ్డుపై నేర్పుకోవాలి, సాయంత్రం టార్పాలిన్ కప్పి కాపలాకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలకు తడుస్తున్న వడ్లు మొలకెత్తుతుంది. కొనేటప్పుడు ఏం పరిస్థితి ఉంటుందోననే భయం పట్టుకున్నది. తడిసిన వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్య ఉంది. ఇలాంటి కష్టాల వల్ల సన్నకారు రైతుల నడ్డి విరుగుతోంది. ఎప్పుడు కొనుగోలు చేస్తారోనన్న ఎదురుచూపులకే రోజులు గడిచిపోతున్నాయి. ఎప్పుడు వానొస్తదో తెలియక భయంతో బతుకుతున్నారు. ముఖ్యంగా లారీలు రావడం లేదని ధాన్యం తరలించడం లేదు. చాలాచోట్ల కడుపు మండిన రైతులు రోడ్డెక్కుతున్నరు. తెచ్చిన ధాన్యం కాంటా వేసి, లారీల్లో తరలించే ఏర్పాట్లు చేస్తే ఈ దుస్థితి రాదు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒకటి,రెండు రోజుల్లో అన్‌లోడ్ చేయించేలా చర్యలు తీసుకోవాలి. లారీలు, హమాలీల కొరత కారణంగా రవాణాలో జాప్యం జరుగుతున్నది. ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. ధాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులను పాలకపక్ష నేతలు పరామర్శించడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. వర్షం పడితే ధాన్యం తడిసిపోతుంది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయకపోవడంతో ఎండలో ఆరబోస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తూకం వేసిన గన్నీ బస్తాలు ఉండటం లేదు. లారీలు సకాలంలో రావడం లేదు. దీంతో ధాన్యం మిల్లులకు తరలించే వరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. లారీల సమస్య తీవ్రంగా ఉన్నదని, అదనంగా డబ్బులు ఇవ్వాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చెప్తున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో అడుగడుగునా రవాణా కష్టాలు నిత్యం ఎదురవుతున్నాయి. హమాలీలు అందుబాటులో లేకపోవడంతో పాటుగా లారీల కొరత వేధిస్తుండటంతో కల్లాల్లో ధాన్యం నిలిచి పోతుంది. రోజుల తరబడి వేచి చూస్తే కానీ ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయింది. దొడ్డు ధాన్యాన్ని దించుకునేందుకు రైస్ మిల్లర్లు తీవ్రంగా సతాయిస్తున్నారు. నాలుగైదు కిలోలు తరుగు పేరిట దోచేస్తున్నారు. లేదంటే లారీల్లోని ధాన్యం సంచులు దించుకునేందుకు ససేమిరా అంటున్నారు. లారీల యజమానులు సైతం సంచికి రూ.4వరకు వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లర్లకు తోడుగా పీఏసీఎస్ సెంటర్లలో సహకార సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రైతులను నిలువునా ముంచేస్తున్నారు. ధాన్యం తరలించడంలో జాప్యం జరుగుతుండటం తో రైతులు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేయాల్సి వస్తోంది. ఎక్కడ చూసినా గన్నీ సంచులు లేవని, లారీలు వస్తలేవని మక్కలు కాంటా వేస్తలేరని రైతులు వాపోతున్నారు. కాంటా పెట్టాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. గన్నీ సంచులు లేవు మీరే కొనుక్కోవాలని అంటున్నారు. రైతులకు ఇది జీవన్మరణ సమస్యగా మారింది. ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టి సారించాలి. కలెక్టర్లు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదని పరిస్థితులు చెబుతున్నాయి. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారన్నది పాలకుల చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంది.

# ఇక కోల్ గ్యాస్‌ఫికేషనే శరణ్యం



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు భగ్గుమన్నప్పటినుంచి ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తీవ్రంగా నెలకొన్న సంగతి తెలిసిందే. ఇన్నాళ్లూ భారత్‌లో ఇంధన నిల్వలు తగినంత ఉండడంవల్ల పెద్దగా సమస్య తెలియలేదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇంధనంకోసం విదేశాలపై ఆధారపడడం ఎంత తగ్గిస్తే అంతమంచిదన్న భవిష్య దృష్టితో కేంద్ర ప్రభుత్వం బొగ్గు గ్యాసిఫికేషన్ పథకాన్ని తెరపైకి తీసుకువచ్చింది. ఈమేరకు కోల్‌గ్యాస్‌ఫికేషన్ కోసం రూ. 37,500 కోట్ల రాయితీ పథకాన్ని అంగీకరించడం చారిత్రాత్మకమైన మార్పు. దీని ద్వారా 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాస్‌గా మార్చి, విదేశాలనుండి దిగుమతి చేసుకునే ఎరువులు, రసాయనాల భారాన్ని తగ్గించడమే ప్రధాన లక్షం. ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో ఇంధన రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ నిర్ణయం అత్యంత కీలకం కానుంది. భారత దేశ ఇంధన రంగంలో ఒక కొత్తశకానికి కేంద్ర ప్రభుత్వం పునాది వేసింది. మన దేశంలో అపారమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నప్పటికీ రసాయనాలు, ఎరువులకోసం మనం ఇంకా విదేశీ దిగుమతులపైనే ఆధారపడుతున్నాం. ఈ పరిస్థితిని మార్చేందుకు ఈ భారీ పథకానికి కేంద్రం ఆమోదముద్రవేసింది. కేవలం బొగ్గును మండించి విద్యుత్ తీయడమే కాకుండా, దాన్ని గ్యాస్‌గా మార్చి విలువైన ఇంధనాలుగా మార్చడమే ఈ ప్రాజెక్ట్ అసలు ఉద్దేశం. చాలామంది బొగ్గు అంటే కేవలం థర్మల్ విద్యుత్ ప్లాంట్లలో మండించి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే నల్లని రాయి అనుకుంటారు. కానీ గ్యాసిఫికేషన్ ప్రక్రియలో బొగ్గును మండించరు. బదులుగా దాన్ని నియంత్రిత ఆక్సిజన్, నీటి ఆవిరితో అధిక పీడనంతో రసాయనిక చర్యకు గురిచేస్తారు. ఇలా చేయడం వల్ల సిన్ గ్యాస్ (సింథటిక్ గ్యాస్)అనే వాయు మిశ్రమం ఉత్పత్తి అవుతుంది. ఇందులో కార్బన్‌మోనాక్సైడ్, హైడ్రోజన్, మిథేన్ ఉంటాయి. వీటితో మనం పెట్రోల్, డీజిల్, యూరియా, మిథనాల్ వంటివి తయారు చేయవచ్చు. పతనమవుతున్న నైతిక విలువలు అంటే భూమిలో ఉన్న బొగ్గును గ్యాస్ రూపంలో బయటకు తీసి, దాంతో మనం విదేశాల నుంచి కొనే గ్యాస్ అవసరాలు తీర్చుకోవచ్చు. ప్రస్తుతం భారత్ తనకు కావలసిన ముడి చమురులో 83%, మిథనాల్‌లో 90%, విదేశాలనుంచే దిగుమతి చేసుకుంటోంది.ఈ కొత్త పథకం ద్వారా దేశీయ బొగ్గునే వినియోగించుకుంటే లక్షల కోట్ల రూపాయలు ఆదా అవుతాయి. మన దగ్గర 200 ఏళ్లకు సరిపడే బొగ్గు నిక్షేపాలు ఉన్నాయి. వాటిని సమర్థవంతంగా వాడుకుంటే దిగుమతుల భారం తగ్గుతుందని కేంద్రం చెబుతోంది. గతంలో బొగ్గు గ్యాస్‌ఫికేషన్ పథకానికి కేవలం రూ. 8500 కోట్లు మాత్రమే కేటాయించారు. కానీ ఇప్పుడు దాన్ని దాదాపు నాలుగు రెట్లు పెంచి రూ. 37,500 కోట్లు చేయడం బట్టి ప్రభుత్వం ఈ పథకం ఆవశ్యకత ఎంత ఉందో ప్రత్యేకించి శ్రద్ధ తీసుకున్నట్టు స్పష్టమవుతోంది. ఒక్కో ప్రాజెక్టుకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని కూడా రూ. 1350 కోట్ల నుంచి రూ. 3000 కోట్ల వరకు పెంచారు. దీనివల్ల రిలయన్స్, అదానీ వంటి ప్రైవేట్ దిగ్గజాలతోపాటు కోల్ ఇండియా, గెయిల్ వంటి ప్రభుత్వ సంస్థలు కూడా ఈ రంగంలోకి భారీగా పెట్టుబడులు పెట్టే అవకాశం కలుగుతుంది. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాస్‌గా మార్చాలనే లక్షాన్ని చేరుకోవడంలో ఈ ప్యాకేజీ ఒక 'గేమ్ ఛేంజర్' కానుంది. దీనివల్ల చమురు దిగుమతులు 10 నుంచి 15 శాతం తగ్గుతాయి. రూ. 50,000 కోట్లు ఆదా అవుతాయి. కేవలం దిగుమతులు తగ్గడమే కాకుండా, పర్యావరణానికి కూడా మేలు జరుగుతుంది. ఎందుకంటే బొగ్గును నేరుగా మండించడం కంటే గ్యాస్‌గా మార్చి, వాడటం వల్ల కాలుష్యం తగ్గుతుంది. ఈ ప్రాజెక్టు ఆర్థిక వ్యవస్థకు చాలా ఊతం ఇస్తుంది. బొగ్గు విలువ 2 నుంచి 3 రెట్లు పెరుగుతుంది. జిడిపికి 2% తోడవుతుంది. చమురు దిగుమతులు తగ్గడంతో రూపాయి విలువ పెరిగే అవకాశం కలుగుతుంది. ద్రవ్యోల్బణం అదుపులో ఉంటుంది. హైదరాబాద్, విశాఖ, విజయవాడ వంటి నగరాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉంటాయి.2030 నాటికి 10 గిగావాట్ హైడ్రోజన్ ప్యూర్ పవర్ టార్గెట్ చేసేందుకు ఈ మిషన్ సహాయపడుతుంది. సంస్కృతే శ్వాసగా.. తెలుగు రాష్ట్రాల్లో బొగ్గు గనుల ఆర్థికానికి ఇది వెన్నెముక లాంటిది. 2025 లో మనదేశంలో 1 బిలియన్ టన్నుల కన్నా ఎక్కువగా బొగ్గు ఉత్పత్తి అయింది. ప్రపంచం మొత్తంమీద బొగ్గు నిల్వలు అధికంగా ఉన్న దేశాల్లో భారత్ కూడా ఒకటైనప్పటికీ 80% ఖనిజ బొగ్గు నేరుగా విద్యుత్ కోసం మండించడమవుతోంది. మన బొగ్గుబూడిద ఎక్కువగా, తక్కువ క్యాలరీల విలువైనదైనప్పటికీ నేరుగా మండించడం కాలుష్యం వెదజల్లుతోంది. ఈ విషయంలో గ్యాస్‌ఫికేషన్ అమలైతే ఈ సమస్యలేవీ ఉండవు. ఉక్కు, రసాయనాలు, ఎరువులకు హైడ్రోజన్ అవసరం ఎక్కువ. గ్యాస్‌ఫికేషన్ వల్ల గ్రేహైడ్రోజన్, బ్లూహైడ్రోజన్ కూడా ఉత్పత్తి అవుతాయి. ఒడిశాలోని తాచేరు ఎరువుల ప్లాంట్ దేశంలోనే మొట్టమొదటి కోల్‌గ్యాస్‌ఫికేషన్ ఆధారిత ఎరువుల ప్లాంట్ కానున్నది. ఏటా 1.27 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తుందని అంచనా వేస్తున్నారు. జిందాల్ స్టీల్‌కు చెందిన అంగూల్ ప్లాంట్ ప్రపంచం లోనే భారీ సిన్‌గ్యాస్ ఆధారిత స్టీల్ ప్లాంట్‌లుగా ఉంటున్నాయి. దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఈ ప్లాంట్లను ఆ సంస్థ విస్తరింపచేస్తోంది. కోల్ ఇండియా, గెయిల్, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ తదితర సంస్థలు ఇంటిగ్రేటెడ్ గ్యాస్‌ఫికేషన్ ఎకో సిస్టమ్‌ను నెలకొల్పడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే ఇవన్నీ సవాళ్లతో, అనేక చిక్కులతో కూడుకున్నాయి. కోల్‌గ్యాస్‌ఫికేషన్ విలువను చైనా ఏనాడో గుర్తించి ఆయా ప్లాంట్ల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో కోల్‌గ్యాస్‌ఫికేషన్ దిశగా ముందుకెళ్లడమే సరైన మార్గంగా కనిపిస్తోంది.

# మక్కరైతుల బొక్కబోర్లా

## కొనుగోళ్లు లేక నానా తంటాలు

నిజామాబాద్ : నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో మక్కలు, జొన్న రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జరగాల్సిన కొనుగోళ్లు ముందుకు కదలడం లేదు. అనుమతులు రాకపోవడంతో కొనుగోళ్ల ప్రక్రియనే చేపట్టలేదు. మే 20 నుంచి జొన్న కొనుగోళ్లకు మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే మార్కెట్ యార్డుల్లో నెలల తరబడి పంట ఉత్పత్తులతో రైతులు పడిగాపులు కాస్తూ వేచి చూస్తున్నారు. మక్క రైతుల పరిస్థితి దయనీయంగానే చేరింది. కొనుగోళ్లు తూతూ మంత్రంగా చేపట్టి చేతులు ఎత్తేశారు. రూ.2400 కనీస మద్దతు ధర అన్నది ఎక్కడా అమలు కావడం లేదు. మక్క రైతులు బాధలకు ప్రభుత్వం స్పందించడం లేదు. మార్క్‌ఫెడ్ అధికార యంత్రాంగం చేతులు ఎత్తేసినట్లే కనిపిస్తోంది. కొనుగోళ్ల విషయంపై మౌనం పాటిస్తోంది. ప్రైవేటు కొనుగోళ్లు మినహాయించగా 8లక్షల 65వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 6లక్షల 29వేల 915 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 739 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.అన్ని చోట్ల కేంద్రాలను తెరిచారు. ప్రస్తుతం 653 చోట్ల కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. 86 చోట్ల కొనుగోళ్లు పూర్తయ్యాయి. కామారెడ్డి జిల్లాలో 5లక్షల 11వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు టార్గెట్ పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 3లక్షల 14వేల 589 మెట్రిక్ టన్నులు సేకరించారు. 42వేల 225 మంది రైతుల నుంచి రూ.751.55 కోట్లు చెల్లింపులు పూర్తి చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 414 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించారు. అన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా 329 కేంద్రాల్లో ప్రస్తుతం కొనుగోళ్లు జరుగుతున్నాయి. 67 చోట్ల కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసేశారు. ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం తప్ప కొనుగోళ్లు జరగక రైతులు కల్లాలవద్దనే పడిగాపులు పడుతున్నారు. కొన్నిచోట్ల ధాన్యం తూకం వేసి మూడు రోజులైనా, లారీలు వస్తలేవని సంచులు తీసుకుని పోవడం లేదు. తూకం వేసిన బస్తాలు ఎండల్లోనే ఎండిపోతున్నాయి. డ్రైవర్లకు రూ.2 ఇస్తేనే లారీలు వస్తాయని చెబితే దానికీ ఒప్పుకున్న రైతులు అందుకు కూడా సరే అంటున్నారు.. అయినా లారీలు వస్తలేవని అంటున్నారు.

# అభినయ దర్శన వ్యవహారంపై విచారణ

విశాఖపట్నం,మే22 : క్రైస్తవ మత ప్రచారకుడు, నటుడు అభినయ్ దర్శన్ వ్యవహారంపై హోం మంత్రి అనిత స్పందించారు. అభినయ్ దర్శన్ వ్యవహారంలో విచారణ జరుగుతోందని.. ఈ వ్యవహారంలో రాజకీయ కోణంపైనా పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. కుట్రకోణం లేకపోతే కడప నుంచి అల్లూరి జిల్లాకు రావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అమాయకపు గిరిజనులను అభినయ్ దర్శన్ నమ్మించి పాస్టర్ అవతారం ఎత్తారని.. ఆయనపై దాడి జరగకపోయినా జరిగిందని నమ్మించారన్నారు. అభినయ్ దర్శన్ వ్యవహారంలో ఎవరు ఉన్నారనేది త్వరలో బయటపడుతుందని తెలిపారు. దర్శన్‌పై క్రిమినల్ కేసులు ఉన్నాయని.. వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేశారని హోంమంత్రి వెల్లడించారు.

# రెండో వారం 'నో వెహికల్ డే' పాటించిన నిమ్మల


### పాలకొల్లు నుంచి రైలులో విజయవాడకు రాక

### అక్కడి నుంచి సైకిల్‌పై పార్టీ కార్యాలయానికి చేరిక

పాలకొల్లు,మే22 : రెండో వారం 'నో వెహికల్ డే' సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు రైలులో ప్రయాణించారు. శుక్రవారం పాలకొల్లు నుంచి ట్రైన్‌లో సాధారణ ప్రయాణికులతో కలిసి విజయవాడకు మంత్రి చేరుకున్నారు. రామవరప్పాడు రైల్వే స్టేషన్ నుంచి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం వరకు సైకిల్‌పై వెళ్లారు. వరుసగా రెండో వారం కూడా నో వెహికల్ డే సందర్భంగా సుమారు 18 కిలోమీటర్ల మేర మంత్రి నిమ్మల సైకిల్ తొక్కారు. తాడేపల్లి దగ్గర నిమ్మలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఒకే సైకిల్‌పై ఇద్దరూ కూడా పార్టీ కార్యాలయానికి వెళ్లారు. జగన్ ఒక పిచ్చి తుగ్లక్ అంటూ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మావిగన్ అంటే కూటమి భయపడటం లేదని.. ప్రజలే భయపడు తున్నారని తెలిపారు. అధికారం కోసం జగన్ ఎంతకైనా తెగిస్తారని మండిపడ్డారు. హత్యా రాజకీయాలు జగన్‌కు అలవాటన్నారు. అమరావతిలో జరుగుతున్న పనులు చూసి వైసీపీ అధినేతకు భయం మొదలైందని.. అందుకే అమరావతిపై విషం కక్కుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మళ్లీ సీఎం అయితే పొట్టేలు తలల స్థానంలో ప్రజల తలలు నరుకుతారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 11 సీట్లు కూడా రావని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

# స్థితప్రజ్ఞతతోనే మానసిక ప్రశాంతత !

తిరుమల : కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ స్థితప్రజ్ఞత అలవాటు చేసుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుంది. జీవితమంటేనే నిత్య సంఘర్షణ. కష్టాలు, సుఖాలు, దఃఖాలు ఉండనే ఉంటాయి. అవి నిరంతరం మనలను వెన్నంటి ఉంటాయి. ఎవరి జీవితం కూడా పూలపాన్పులా ఉండదు. డబ్బు ఉన్నవారుకూడా మరింత డబ్బు సంపాదించేక్రమంలో సుఖాన్ని పొందడం లేదు. పదవులు ఉన్నవారు ఉన్నత పదవుల కోసమో, పదవులను రక్షించుకోవడం కోసమో ప్రశాతం జీవనం సాగించడం లేదు. జీవితం ఉలా ఉన్నా...స్థిమితంగా ఉండడం అన్నది అలవాటు వల్ల వచ్చే విద్య. దీనికి మనం సిద్దంగా ఉంటే చాలు. మనస్సును అదుపులో పెట్టుకోగలిగితే ఏదైనా సాధించవచ్చు. సంతోషంగా ఉండేవాడిలో కక్షలు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి. భూటాన్ రాజ్యం ధనిక దేశం కాదు. కానీ, అక్కడి ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారట. చాలావరకు వారంతా వజ్రయాన బౌద్ధులు. తొలి శతాబ్దంలో భారతదేశం నుంచి భూటాన్ వెళ్ళిన బౌద్ధ సన్యాసి పద్మసంభవుడు వారికి గురువు. ఆనందంగా జీవించడంలో దైవత్వం ఇమిడి ఉందని ఆయన చెప్పిన సూత్రాన్ని అక్కడి ప్రజలు ఇప్పటికీ నమ్ముతారు. అలాంటి జీవన విధానాలనే పాటిస్తారు. ఆనంద స్థితిని అందుకోవడం కష్టతరం కాదని బుద్ధుడి తొలి శిష్యుల్లో ఒకడైన ఆనందుడు రాసిన దమ్మమార్గం చెబుతోంది. ఆనందం అంతరాంతరాళాల్లోంచి ఉబికి వచ్చేది.



ఆధ్యాత్మికం

# రైతును రాజును చేస్తామని.. హమాలీని చేసింద్రు

- మొక్కల కొనుగోళ్లలో విపరీత జాప్యం
- ఒక్క ట్రాక్టర్ దిగుమతికి నాలుగు రోజులు
- కిరాయి తో పాటు వెయిటింగ్ చార్జీలు అదనం
- రైతులే హమాలీలుగా మారిన వైనం
- ప్రజా పాలనలో రైతుకు బస్తాభిషేకం
- మక్కల కొనుగోళ్లపై ది క్రైమ్ న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం...




**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** మాది రైతు ప్రభుత్వం.. రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం.. చిత్తశుద్ధితో పని చేస్తున్నాం.. రైతును రాజును చేస్తాం అని సభల్లో సమావేశాల్లో మైకులు పగిలేలా అరిచిన నాయకులు ఇప్పుడు అదే రైతును గోదాముల వద్ద హమాలీలుగా మార్చి వీపున బస్తాలు మోయిస్తున్నారు. ప్రచారాల్లో రైతు తలపై కిరీటం పెట్టిన ప్రభుత్వం గ్రౌండ్లో మాత్రం రైతు భుజాలపై మక్కల బస్తాలు ఎక్కించింది.. దీని పేరే ప్రజాపాలనట.. రైతు సంక్షేమమట.. ఆ తర్వాత రైతు ముఖంలో చిరునవ్వులట.

ప్రియమైన నాయకులారా.. ఒక్కసారి గోదాముల దగ్గరకు వచ్చి చూడండి అంటూ పిలుస్తున్నారు అన్నదాతలు. అక్కడ రైతు ముఖంలో చిరునవ్వు కాదు.. ఎండలో ఎండిపోయిన చెమట చారలు కనిపిస్తాయి. రోజుల తరబడి ట్రాక్టర్ మీద కాపలా కాస్తూ ఈ రోజైనా లోడు దిగక పోతుందా? అని ఎదురుచూస్తున్న రైతు కళ్ళలో నిద్ర లేదు..నిస్పృహ మాత్రమే కనబడుతుంది.

ప్రభుత్వం గన్ని బ్యాగులను సరఫరా చేయాలి, హమాలీలను పెట్టాలి, వేగంగా కొనుగోళ్లు జరపాలి.. కానీ ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. రైతే సంచులు కొనుక్కోవాలి.. ట్రాక్టర్ కిరాయి పెట్టుకోవాలి.. గోదాముల చుట్టూ తిరగాలి.. రైతే బస్తాలు దించాలి. అంటే చివరికి రైతు తన కష్టానికి తానే కూలీగా మారాలి. ఇది నేటి దేశానికి అన్నం పెట్టే అన్నదాత దుస్థితి.

ఒక ట్రాక్టర్లో సుమారు 100 బస్తాలను తీసుకొస్తే.. ఆ లోడు దిగడానికి కనీసం నాలుగు రోజుల సమయం పడుతున్నది. అంతవరకు ట్రాక్టర్ యజమాని కిరాయితో పాటు వెయిటింగ్ చార్జీలు అదనంగా వేస్తున్నాడు. రోజుల తరబడి ఒకే చోట లోడుతో ఉండడంతో టైర్లు దెబ్బతింటున్నాయి కనుక ఈ అదనపు చార్జీని రైతుపై మోపక తప్పడం లేదంటున్నారు. పండించిన పంట కంటే ట్రాక్టర్ వెయిటింగ్ మీటర్ వేగంగా పరుగెడుతున్నది.

కొంచెం ఎక్కువ మొత్తంలో సాగు చేసిన రైతు పరిస్థితి మరీ దారుణం. వాటిని అమ్ముకోవడానికి నాలుగు సార్లు గోదాముల చుట్టూ తిరుగుతున్నాడు. ఒక లోడు దిగి మరోలోడు సిద్ధమయ్యేసరికి సీజన్ మారిపోతున్నది. ఎండాకాలం మొత్తం మక్కలు అమ్ముకోవడానికే సరిపోతుందని, కాలం నెత్తి మీదికి రావడంతో రాబోయే పంట కాలానికి దుక్కులు సిద్ధం చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇక నాయకుల మాటలు మరోలా ఉంటున్నాయి. వాళ్ల మాటలకు నవ్వాలో ఏడవాలో అర్థం కాని పరిస్థితి. రైతు చాలా ఆనందంగా ఉన్నాడట. సంతోషంతో ఆనందభాష్పాలు కారుస్తున్నాడట. నిజమే ఎండలో కాలిపోతూ.. భగభగ మండే ఎండల్లో వడగాడుపులను తట్టుకుంటూ.. బస్తాలు మోస్తూ.. ట్రాక్టర్ చార్జీలు చెల్లిస్తూ.. రాత్రి పగలు తేడా లేకుండా గోదాముల దగ్గర పడిగాపులు కాస్తూ.. చాలా సంతోషంగానే ఉన్నాడు.

ఏసీ గదుల్లో కూర్చున్న నాయకులకు అధికారులకు ప్రస్తుతం రైతు పడుతున్న కష్టం కనిపించడం లేదు. కాగితాల్లో మాత్రం రికార్డు స్థాయిలో కొనుగోలు జరిపామంటూ ప్రకటనలు ఇస్తున్నారు.

రైతుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తూ రైతును రాజును చేస్తామన్న పెద్దలు కనీసం ఆ రైతును కూలీగా మారకుండా కాపాడ లేకపోతే ఇచ్చిన హామీలకు విలువ ఏముంటుందనే ప్రశ్న రైతు నోట వినబడుతున్నది.

ప్రచారాల్లో రైతుకు కిరీటం పెట్టడం చాలా సులువు కానీ అతని కన్నీళ్లు తుడవడం అంత సులభం కాదు. అందుకే ఇప్పటికైనా నాయకులు అధికారులు మొద్దు నిద్ర వదిలి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, అదనపు హమాలీలను ఏర్పాటు చేసి ట్రాక్టర్ల వెయిటింగ్ సమస్యతో పాటు రైతు కష్టాలను పరిష్కరించాలని లేకపోతే రైతు రాజ్యం అన్న నినాదం అర్థంమే మారిపోతుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కరీంనగర్‌లో ఆధునిక ఏబీసీ సెంటర్ ప్రారంభం

- జంతు సంరక్షణతో పాటు ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యం: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్





**కరీంనగర్ టౌన్, మే22 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరంలో వీధి కుక్కల నియంత్రణ, జంతు సంక్షేమం మరియు ప్రజారోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు ఏబీసీ సెంటర్ కీలకంగా మారుతుందని తెలిపారు. జంతువులకు హాని కలగకుండా శాస్త్రీయ విధానంలో శస్త్రచికిత్సలు నిర్వహించి తిరిగి వాటిని సంరక్షణతో విడిచిపెట్టడం జరుగు తుందన్నారు. ప్రజల భద్రతతో పాటు జంతు సంక్షేమాన్ని సమానంగా కాపాడే విధంగా నగర పాలక సంస్థ చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈ కేంద్రంలో శస్త్రచికిత్సలు, వ్యాక్సినేషన్, వైద్య పరీక్షలు నిర్వహించ బడతాయని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని మేయర్ వెల్లడించారు. జంతువుల పట్ల ప్రేమ, బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు , మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కమిషనర్ సువార్త ,కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, వెటర్నరీ వైద్యులు, జంతు సంక్షేమ సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవు

- సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు
- బస్టాండ్, రైస్ మిల్లులు, ఇటుక బట్టీల్లో ముమ్మర సోదాలు
- రంగంలోకి దిగిన యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్



**సుల్తానాబాద్, మే 22(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో గంజాయి, ఇతర మత్తు పదార్థాలను సేవించినా, విక్రయించినా, రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు హెచ్చరించారు. శుక్రవారం సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్, రైస్ మిల్లులు, ఇటుక బట్టీలతో పాటు ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలలో నార్కోటిక్ బృందం, స్థానిక పోలీసులు సంయుక్తంగా 'యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్' (జాగిలాల బృందం)తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. మత్తు పదార్థాలకు యువత, ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించే వారిని వివిధ రకాల వైద్య, సాంకేతిక పరీక్షల ద్వారా గుర్తించి కేసులు నమోదు చేస్తామని, ఎట్టి పరిస్థితిలో ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రైస్ మిల్లులు, ఇటుక బట్టీల యజమానులు తమ ప్రాంగణాలలో విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ ఆదేశించారు. ఇండస్ట్రీలలో పనిచేస్తున్న ప్రతి కార్మికుని గుర్తింపు కార్డులను సేకరించి, వారి పూర్తి సమాచారాన్ని యాజమాన్యం వద్ద ఉంచుకోవాలన్నారు. అక్కడ పనిచేసే మహిళలు, చిన్న పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. మిల్లులు, ఇటుక బట్టీల పరిసరాలలో ఎవరైనా గంజాయి మొక్కలను పెంచితే చట్టపరమైన కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ శాంతియుత వాతావరణానికి సహకరించాలని కోరారు. ఈ తనిఖీలలో ఎస్సై చంద్రకుమార్, మూడవ ఎస్సై అశోక్ రెడ్డి, నార్కోటిక్ బృందం, డాగ్ స్క్వాడ్ సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధిర పట్టణ లోని పారిశుద్ధ్య పై ప్రత్యేక దృష్టి: చైర్ పర్సన్ సామినేని సుజాత




**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) మే 23:** అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత అన్నారు. శుక్రవారం ఖమ్మం భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, జిల్లాలో వివిధ పట్టణ, మండల ప్రతినిధులతో కలిసి మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలోని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టటం జరిగింది అని అన్నారు. పట్టణంలో ఉన్న ప్రతి డ్రైనేజీలో పూడికలు తీయటం, దోమల నివారణకు దోమల మందు పిచికారి, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు మరియు రహదారుల మరమ్మత్తులపై ప్రణాళిక. సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు రేషన్ కార్డులు,మరియు ఇతర పథకాలు సక్రమంగా చేరేలా చూస్తున్నాం అని తెలిపారు.ప్రజల నుంచి వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళుతున్నాం అని అన్నారు.ఇప్పటికే లిస్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు.అండర్ డ్రైనేజీ పనులు,రిటైనింగ్ వాలు,హిందూ స్మశాన వాటికలో మహాప్రస్థానం నిర్మాణం,పర్యాటక అభివృద్ధి,బస్టాండ్ నిర్మాణం, మున్సిపాలిటీ కొత్త బిల్డింగ్ నిర్మాణం పనులు చేరవేగంగా జరుగుతున్నాయి అని తెలిపారు.

# అర్హులైన వారందరికీ పెన్షన్లు తప్పనిసరి సర్పంచ్ ఆదిలక్ష్మి





**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) మే 23:** మండలం పరిధిలో ఇల్లూరు గ్రామ సర్పంచ్ చేకూరి ఆది లక్ష్మీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వృద్ధులకు, పెన్షన్లు, పొలాల ఈ కేవైసీ. గ్రామ పంచాయతీ కార్యాలయంలోని వితంతు వృద్ధాప్య పెన్షన్ల కోసం అర్హులైన లబ్ధిదారులను, గుర్తించే వెరిఫికేషన్, చేయించడం వారికీ ప్రభుత్వంతో చేపట్టిన లైవ్ అథెంటికేషన్, బయోమెట్రిక్ ద్వారా చేశారు, చేకూరి లక్ష్మి మాట్లాడుతూ వితంతువులు వృద్ధులు అధైర్య పడవద్దు, అని వారందరికీ పెన్షన్ తప్పకుండా వస్తుందని తెలియజేశారు. అలాగే పొలాల ఈ కేవైసీ గ్రామంలో ఉన్నటువంటి పేదలకు చేపించడం జరిగింది. వృద్ధులు వితంతువులు ఆదిలక్ష్మి కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జవ్వాజి ఆనందరావు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) మే 23:** కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం నాడు రొంపిమల్ల గ్రామానికి చెందిన తేలూరి కళ్యాణి 42,500 పెద్దప్రోలు నాగేశ్వరావు 21 500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో మధిర టౌన్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు మోదుగు బాబు రొంపి మల్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు గ్రామ కాంగ్రెస్ నాయకులు మేడ వెంకటేశ్వర్లు బాల గాని నాగరాజు సేలం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు





**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) మే 23:** మధిర మండలంలోని విత్తన దుకాణాలు ట్రాన్స్పోర్ట్ ఆఫీసులో సీడ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది అయినా మధిర ఏ డి ఏ ఎస్. విజయ చంద్ర రూలర్ సీఐ మధు తనిఖీలు శుక్రవారం నాడు నిర్వహించారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ సమీపిస్తున్న సందర్భంగా వచ్చినటువంటి విత్తనాలు వాటికి సంబంధించిన ఇన్వాయిసులు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు మరియు స్టాక్ రిజిస్టర్స్ తనిఖీ చేశారు. విత్తనం అమ్మే డీలర్లు కచ్చితంగా ఇన్వాయిస్లు పిసిలు కలిగి ఉండాలని మరియు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా సరియైన డాక్యుమెంట్స్ లేకుండా విత్తనాలమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. అందరూ విత్తన చట్టం 1966 లోబడి విత్తనాల అమ్మాలని సూచించారు. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా తెలుగులోనే రాయాలని సూచించారు. హెచ్ ఐ టి కాటన్ న నిషేధించబడినదని ఎవరైనా అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకవేళ గ్రామాలలో రాత్రిపూట ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి మరియు పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలని డీలర్లకు సూచించారు. తదనంతరం ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీస్ అయినా నవత మరియు క్రాంతి ఆఫీసుల్లో కూడా తనిఖీలు నిర్వహించి వారికి కూడా లూస్ గా వచ్చే విత్తనాల మీద ఎటువంటి సమాచారం వచ్చినా వెంటనే మండల వ్యవసాయ అధికారి కానీ దగ్గర్లో ఉన్న పోలీస్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్ పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండలం గోల్ తండాలో దారుణ ఘటన

## ● భార్యను కొట్టి ఉరివేసి ఆత్మహత్యగా చిత్రీకరణ

**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మండలంలో దారుణ ఘటన వెలుగు సూచింది. భార్యను తీవ్రంగా కొట్టి అనంతరం చున్నీతో ఉరివేసి హత్య చేసి దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించడనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోల్ తండాకు చెందిన బానోత్ శివాజీ మీనాక్షి దంపతులు 12 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు అయితే గత కొంతకాలంగా దంపతుల మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో గురువారం రాత్రి మరోసారి ఇద్దరి మధ్యన ఘర్షణ చేసుకుంది ఆ సమయంలో శివాజీ మీనాక్షి తీవ్రంగా కొట్టాడని అనంతరం చున్నీతో ఉరివేసి చంపి దాన్ని ఆత్మహత్యగా చూపించే ప్రయత్నం చేశాడని కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృత్యదేహాన్ని పరిశీలించారు. మీనాక్షి ఒంటిపై గాయాలు ఆనవాళ్లు గుర్తించినట్లు సమాచారం అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి. కానీ అక్కడ స్థానికులు చెప్పే కథనాల ప్రకారం ఇంటిపై 80 లక్షలు లోన్ ఉంది, ఆమె పేరు మీద కోటి రూపాయల ఇన్సూరెన్స్ ఉంది. ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం భార్యని చిత్రవద చేసి, చివరకు హత్య చేసినట్లు ఆరోపణ వెల్లు వెత్తుతున్నాయి. గతంలో భార్యను కింద పడేసి పిడిగుద్దులతో హింసించిన దృశ్యాలు చూపించి.. భర్త శాడిజాన్ని చూపెట్టినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. 14 సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకొని ఇద్దరు



బాబులతో తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు స్టేజి దగ్గరలోని గోల్ తండాలో కాపురం ఏర్పాటు చేసుకున్న మీనాక్షి, శివాజీ దంపతులు ఈరోజు ఆమెను హత్య చేసి ఉరేసుకున్నట్టుగా చిత్రీకరించిన భర్త ఏమీ తెలియనట్లుగా పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు సమాచారం. ఇన్సూరెన్స్ డబ్బు కోసమే ఈ హత్య జరిగిందా? శివాజీ మనసులో మరి ఏదైనా దురుద్దేశం ఉందా అనే కోణంలో విచారణ జరపాలని కోరుతున్న మృతురాలి బంధువులు. ఈ విషయంపై పూర్తి సమాచారం తెలవాలంటే పోస్టుమార్టం రిపోర్టు వస్తే గాని హత్య జరిగిందా లేకపోతే ఆత్మహత్య తానే చేసుకుందా అనే పూర్తి సమాచారం తెలుస్తుందని స్థానికులు చెబుతున్నారు.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డెక్కిన ఇందిరా క్రాంతి గ్రామదీపికలు

## ● వివోఏ జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలు ప్రారంభం

**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న గ్రామదీపికలు, వివోఏలు (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు) తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమబాట పట్టారు. రాష్ట్ర గ్రామదీపికల సమైక్య జేఏసీ, వివోఏ జేఏసీ పిలుపుమేరకు తిరుమలాయపాలెం మండల కేంద్రాల్లో నిరవధిక సమ్మెను ధర్నాను ప్రారంభించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తిరుమలాయపాలెం మండల కేంద్రాల్లో గ్రామదీపికలు భారీ సంఖ్యలో రోడ్డెక్కి నిరసనలు చేపట్టారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ మహిళా సంఘాల బలోపేతం, స్వయం సహాయక సంఘాల నిర్వహణ, పేద మహిళల ఆర్థికాభివృద్ధికి గ్రామదీపికలు, వివోఏలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, మహిళా సంఘాల పర్యవేక్షణ, బ్యాంకు లింకేజీలు, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణలో నిరంతరం సేవలందిస్తున్న తమను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే గౌరవ వేతనాలు పెంచడం, ఉద్యోగ భద్రత కల్పించడం, ఈఎస్ఐ, పీఎఫ్, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం అందుతున్న వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీవనం సాగించడం కష్టమవుతోందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో



ఉద్యమమే మార్గమైందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు రావాలని, తమ అమూల్యమైన డిమాండ్లపై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసేంత వరకు నిరవధిక సమ్మెలు కొనసాగిస్తామని జేఏసీ నాయకత్వం హెచ్చరించింది. ఈ నిరసన కార్యక్రమాల్లో గ్రామదీపికలు, వివోఏలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో వివో ఎ లా జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల, మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా, పులి శెట్టి అరుణ, సామినేని కరుణ, నెట్టు స్వరూప రాణి, గంధసిరి ఇందిరా, మేకల కృష్ణవేణి, గోపోజి ఉపేంద్ర, నవిల మరియమ్మ, మండాది కళమ్మ, గుండా సువర్ణ, కామల్ల, లలిత, నాయిని, శ్రీలత, కొమ్ము కళ్యాణి, మహంకాళి, ప్రసాద్, వాంకుడోత్ వెంకన్న, తాళ్లపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్‌లు ఇవ్వాలని, పెంచిన ఆస్తి పన్నులు తగ్గించాలని 25న ధర్నా: వై. విక్రమ్

**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ప్రకారం అర్హులైన వారికి వెంటనే నూతన పెన్షన్‌లు ఇవ్వాలని, పెన్షన్ 2016 రూపాయలు నుంచి 4016 రూపాయలు పెంచి ఇవ్వాలని, ఖమ్మం నగరంలో పెంచిన ఆస్తి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25 సోమవారం కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరగబోయే ధర్నా జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ కోరారు. శుక్రవారం సుందరయ్య భవనంలో జరిగిన పార్టీ టూ టౌన్ కమిటీ సమావేశంలో వై విక్రమ్ మాట్లాడుతూ గతంలో ఎతీం ప్రభుత్వం వున్నప్పుడు కొత్త పెన్షన్ లు ఇవ్వలేదు అని, మేము అధికారంలోకి రాగానే కొత్త పెన్షన్ లు ఇస్తామని, ఇచ్చే పెన్షన్ పెంచి ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలో వచ్చి రెండున్నర సంవత్సరాల దాటిన కూడా నూతన పెన్షన్ లు ఇవ్వడం లేదు అని విమర్శించారు. 57 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ లు ఇస్తామని హామీ కూడా అమలుచేయడం లేదు అని ఆరోపించారు. ఖమ్మం నియోజకవర్గం వేలాది మంది అర్హత వున్న వారు పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు అని తెలిపారు. తాము అధికారంలోకి రాగానే పింఛను 2016 రూపాయలు నుంచి 4016 రూపాయలు పెంచుతాం అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు అధికారులు వెరిఫికేషన్ పేరుతో అర్హత కల్గిన వారిని తీసివేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పింఛను పరిశీలన కూడా మాజీ కార్పొరేటర్ల ఇండ్లలో కొద్దిమంది అధికారులు విచారణ చేస్తున్నారు అని ఆరోపించారు. కమిషనర్ వెంటనే అధికారులపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. పింఛను వస్తున్న ఇండ్లకు అధికారులు వెళ్లి వెరిఫికేషన్ చేయాలని




డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో ఆస్తి పన్నులు భారీగా ప్రజలపై ఆర్థిక భారాలు వేశారని వెంటనే పెంచిన ఆస్తి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేశారు. వస్తున్న ఆస్తి పన్నులు బిల్లులు చూసి సామాన్య మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రజా సమస్యలపై సోమవారం కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరగబోయే ధర్నా కు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వై విక్రమ్ కోరారు. ఈ సమయంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, జె వెంకన్న బాబు, సి ఎహ్ భద్రం, ఉపేంద్ర నాయక్, మచ్చా సూర్యం, రవీంద్ర, హుస్సేన్, షఫీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై జిల్లా స్థాయి సమీక్ష

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కొంగర కలాన్‌లోని రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్ కాంప్లెక్స్) సమావేశ మందిరంలో శుక్రవారం 99 రోజుల కార్యాచరణ "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" రంగారెడ్డి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణ రెడ్డి, చైర్మన్లు కోదండారెడ్డి, చల్లా నర్సింహ రెడ్డి, మల్ రెడ్డి రామిరెడ్డి, జగదీశ్వర్, కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి తదితరులతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. పేదవారి కల ఇందిరమ్మ ఇల్లు అని, పేదలకు భారం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల నిర్ణయాలు తీసుకుంటోందని, అర్హులైన నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు అందేలా చూడాలని తెలిపారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడు నెలలు




పూర్తయ్యిందని, ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ సంక్షేమం, అభివృద్ధిలో రాజీపడకుండా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. "మేం పాలకులం కాదు, సేవకులం" అన్న భావనతో ప్రజల అవసరాలే కేంద్ర బిందువుగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు కాగితాలపై కాకుండా ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. మార్చి 6 నుంచి 99 రోజుల పాటు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఉద్యమంలా సాగాలని సూచించారు. గ్రామాలు, వాడల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని, వేగంగా ఫైళ్ల పరిష్కారం, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని తెలిపారు. మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు సౌకర్యం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళ సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా చూడటం అందరి బాధ్యత అన్నారు. "తెలంగాణ రైజింగ్ – 2047" విజన్‌తో తెలంగాణను అన్ని రంగాల్లో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపాలన్నది ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. సీఈయూఆర్, పీయూఆర్, ఆర్ఈఏఆర్ ఈ మూడు విభాగాల పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ 99 రోజుల కార్యాచరణ సాధారణ కార్యక్రమం కాదని, ఇది ఒక దీక్ష అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై దేశానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఒక మినీ ఇండియా అని పేర్కొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. మహిళల కోసం త్వరలో ఎల్లమ్మబండలో మహిళ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, మహిళ భవనం కూడా నిర్మిస్తామని వెల్లడించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసి అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు


**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) మే 23:** మధిర పట్టణంలోని నవశకం అండ్ కోనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నాడు ఉదయం 10 గంటలకు పట్టణం లో టిఎం స్కూల్, మెయిన్ రోడ్ నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు పట్టణ ప్రజలందరూ ఈ యొక్క వైద్య శిబిరాన్ని అందరు దీనిని సద్వినియోగం చేసుకోగలరని, కోన ఫౌండేషన్ చైర్మన్ కోన నరసింహారావు శుక్రవారం నాడు పత్రిక ప్రకటనకు తెలిపారు.



# జిన్నారం తహసీల్దార్ కార్యాలయం ముందు న్యాయం కోసం 85 ఏళ్ల వృద్ధుడి ధర్నా

## భూమి ఇతరుల పేరుపై మార్చారని రెవెన్యూ అధికారులపై ఆరోపణలు

**పటాన్చెరు (జిన్నారం) మే 22(ది క్రైమ్ న్యూస్):** సంగారెడ్డి జిల్లా శివనగర్ గ్రామానికి చెందిన 85 సంవత్సరాల వృద్ధుడు రవిశంకర్ న్యాయం కోసం జిన్నారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. గ్రామంలోని సర్వే నంబర్ 172లో ఉన్న తన 14 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు తప్పుదోవ పట్టించి ఇతరుల పేరుపై మార్చారని ఆయన ఆరోపించారు. తన భూమికి సంబంధించిన పక్కా సాక్ష్యాలు, పత్రాలు చూపించినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని రవిశంకర్ వాపోయారు. భూమిని



తిరిగి తన పేరుపై నమోదు చేయాలని పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికాలో నివసిస్తున్న రవిశంకర్, సమస్య పరిష్కారం కోసం ఆరు నెలల క్రితం భారత్‌కు వచ్చి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఫలితం లేకపోయిందని తెలిపారు. ప్రస్తుతం నెలరోజుల్లో తిరిగి అమెరికాకు వెళ్లాల్సి ఉన్నా, తన సమస్య మాత్రం అలాగే ఉందని బాధ వ్యక్తం చేశారు. దిక్కుతోచని పరిస్థితిలో న్యాయం కోసం జిన్నారం తాసిల్దార్ కార్యాలయం ముందు కూర్చున్నానని, అధికారులు కనికరించి తనకు న్యాయం చేయాలని రవిశంకర్ వేడుకుంటున్నారు.

# జిన్నారం పురపాలక సంఘ సాధారణ సమావేశం

## తైబజార్ నిర్వహణ, ఆదాయ వనరుల పెంపుపై కీలక నిర్ణయాలు



**పటాన్చెరు (జిన్నారం) మే 22 (ది క్రైమ్ న్యూస్):** జిన్నారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం జిన్నారం పురపాలక సంఘ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ ఆదాయ వనరుల పెంపు, తైబజార్ నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి ఆమోదం తెలిపారు. పారదర్శక విధానంలో వార్షిక వేలం నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జిన్నారం వార్డులో ప్రతి బుధవారం, సోలక్‌పల్లి వార్డులో ప్రతి శనివారం నిర్వహించే వారపు సంతలకు తైబజార్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన ఆదాయ వనరులను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సభ్యులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు జిన్నారం పురపాలక సంఘ కమిషనర్ ప్రకటన విడుదల చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం

## రక్త పరీక్షలు నిలిచిపోవడంతో రోగుల ఇబ్బందులు

## సిబ్బంది లేక ప్రైవేట్ ఆసుపత్రుల బాట పట్టుతున్న పేషెంట్లు



**పటాన్చెరు(జిన్నారం) మే 22(ది క్రైమ్ న్యూస్ ):** జిన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు నిర్వహించే సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల రోజులుగా రక్త పరీక్షలు చేసే ఉద్యోగిని విధులకు హాజరు కావడం లేదని, ఆసుపత్రిలో ఎప్పుడూ ఖాళీ కుర్చీ మాత్రమే కనిపిస్తోందని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యులు పలు రకాల రక్త పరీక్షలు సూచించినప్పటికీ, వాటిని నిర్వహించే సిబ్బంది లేకపోవడంతో రోగులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఆసుపత్రి సిబ్బందిని ప్రశ్నిస్తే "లీవ్‌లో ఉన్నారు.ఆసుపత్రి పనిమీద వెళ్లారు" అంటూ సమాధానాలు చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో చాలామంది రోగులు ప్రైవేట్ ల్యాబ్‌లు, ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని, అక్కడ అధిక ఖర్చులు భరించాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వస్తే కూడా సరైన సేవలు అందకపోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రక్త పరీక్షల విభాగంలో సిబ్బందిని నియమించి, రోగులకు నిరంతర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# క్వారీ లారీలు నాలుగొద్దులు కొనుగోళ్లకు పెడితే సాలు....!

# నారాయణ, నారాయణ అంతా నీ దయా....!

## ● మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**తిమ్మాపూర్, మే22(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై మాట్లాడుతూ..... కొనుగోలు కేంద్రాల్లో గత రెండు నెలలుగా పడిగాపులు కాస్తున్నా కొనుగోళ్లు లేక అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, బెజ్జంకి మండలం చీలాపూర్ లో బాలయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం కలిచివేసిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఇవి ఆత్మాహత్యలు కావు సర్కార్ హత్యలని మండిపడ్డారు. కార్యకర్తలను వెంటపెట్టుకుని తిరుగుతూ ప్రారంభోత్సవాల్లో ఫోటోలకు ఫోజులిచ్చే ఎంఎల్ఏ కొనుగొళ్ళ నిర్వహణపై ఎందుకు ఆరా తీయడం లేదని ప్రశ్నించారు. మిల్లర్ల వద్ద జరిగే దోపిడీతో వడ్లకోత కాదిది మా కడుపుకోత, ఇంత నిర్లక్ష్యపు ప్రభుత్వాన్ని ఇంత వరకు చూడలేదని రైతులు కన్నీళ్ళు పెడుతున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో రిజర్వాయర్ల ద్వారా పొలాలకు నీరందించి పంటను ఏ-గ్రేడ్ తో కొనుగోలు చేస్తే నేడు ఏ-గ్రేడ్ ఉన్నదాన్ని బి-గ్రేడ్ కు తీసుకువచ్చి క్వింటాలుకు 2360 పెడుతున్నారని, ఒక్క ధాన్యం గింజైనా ఏ-గ్రేడ్ లా కనిపించడంలేదా అంటూ ప్రశ్నించారు. అస్తమానం గత ప్రభుత్వాన్ని విమర్శించే ఎమ్మెల్యే ధాన్యం కోతలో విదించే 20రూపాయలు ఎవరు తింటున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కల్లాల్లో పుట్లకొద్ది పంటపండించే రైతు నేడు కంచంలో మెతుకు దొరకక తల్లడిల్లుతున్నాడని, ఇంత వరకు రైతు కుటుంబాలను పరామర్శించని దౌర్భాగ్యపు ఎమ్మెల్యే కవ్వంపల్లేనని ఆరోపించారు. రైతులకు హామీ ఇస్తేనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పొద్దుతిరుగుడు పంట కొనక ప్రభుత్వంపై తిట్ల పురాణంతో కొత్తపెల్లి, ఊటూరు క్వారీల లారీలను నాలుగు రోజులు వడ్లకొనుగోలుకు పెడితే చాలు నారాయణ, నారాయణ నీదయా అని రైతులు మొరపెడుతున్నారన్నారు. ఇల్లంతకుంట, బెజ్జంకి, గన్నేరువరం మండలాల్లోని పొద్దుతిరుగుడు పంటను తక్షణమే కొనుగోలు చేయాలని లేని యెడల లారీల్లో పంటను క్యాంపు కార్యాలయానికి తరలిస్తామని హెచ్చరించారు. నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాకాల మహిపాల్ రెడ్డి, గంప వెంకన్న, పాశం అశోక్ రెడ్డి, అంతడుపుల సంపత్, మల్లేశం, ఏల శేఖర్ బాబు పార్టీ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో సమావేశంలో పాల్గొన్నారు.

# దాసరి జై రమేష్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విద్యుత్ కాంతులను ప్రజలకు అందించటంలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిన, విద్యుత్ రంగంలో మహోన్నత శిఖరాలను అందుకున్న విజయ్ ఎలక్ట్రికల్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి జై రమేష్ 80వ జన్మదినం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని టి.సి.సి క్లబ్‌లో విజయ్ ఎలక్ట్రికల్ పూర్వ కార్మికులు, ఉద్యోగులు వారి గౌరవార్ధం సాంబమూర్తి ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సౌజన్యంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లిఖార్జున, కార్మిక నాయకుడు సుదర్శన్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ విద్యుత్ కాంతులను ప్రజలకు అందించటంలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిన విజయ్ ఎలక్ట్రికల్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి జై రమేష్ 80వ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుమారు 40 మంది రక్తదానం చేయడం గొప్ప విషయమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని సూచించారు. రక్తదానం చేసే వారు దేవుళ్లతో సమానమని, రక్తదానం ద్వారా ఇతరుల ప్రాణాలను కాపాడగలమని తెలిపారు. ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంతో రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం మంచి కార్యక్రమమని తెలిపారు. మానవతా దృక్పథంతో పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయ్ ఎలక్ట్రికల్స్ పూర్వ ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ అత్యుత్సాహం తగ్గించుకోవాలి...!

## ● సుగుర్తి జగదీశ్వర చారీ



**తిమ్మాపూర్, మే22(ది క్రైమ్ న్యూస్):** సమాజంలో ఉనికి కోసం ఉత్త మాటలు మాట్లాడవద్దని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు సూచించారు. బండి భగీరథ్ పై పోక్సో కేసు నమోదైన సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భాధితుల కంటే ఎక్కువగా స్పందిస్తున్నట్లు పేర్కొన్నారు. నిజంగా భాధితుల కోసం కాకుండా కేవలం తన రాజకీయ మైలేజీ కోసమే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, రాష్ట్రంలో ఎంతో మంది మైనర్ బాలికలు, మహిళలు అత్యాచారానికి గురైనప్పుడు ఏ మాత్రం స్పందించని ప్రవీణ్ ఇంతలా స్పందించడంలో కారణమేంటని ప్రశ్నించారు. భగీరథ్ పై నమోదైన కేసు విషయంలో వాస్తవాలు వెళ్లడయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించిందని తెలినప్పటికీ, ఇష్టమొచ్చిన రీతిలో మాట్లాడటం సమంజసం కాదన్నారు. కోర్టులో ఉన్నటువంటి అంశాన్ని మీడియా ముందు మాట్లాడటమనేది సబ్ జ్యూడిస్ మ్యాటర్ అవుతుందని తెలిసి కూడా ఇలా ప్రవర్తించడం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. భాధితులకు సంబందించిన ఆదారాలేమైనా ఉంటే సిట్ కు అప్పగించాలి కానీ ప్రతీరోజూక మీడియా సమావేశం నిర్వహించి, గోప్యంగా జరుగుతున్న విచారణను ప్రభావితం చేసేలా మాట్లాడటం కరెక్ట్ కాదని ప్రవీణ్ కు సూచించారు. వాస్తవాలను వెలికితీసే పోలీస్ వ్యవస్థ, న్యాయవ్యవస్థ ఉన్నప్పటికీ, సోషల్ మీడియా ద్వారా, ప్రెస్ మీట్ ల ద్వారా అవాస్తవాలను ప్రచారం చేయడం కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ నాయకులైన బండి సంజయ్ పై కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. పోక్సో వంటి సున్నితమైన చట్టాన్ని రాజకీయ లాభాల కోసం వాడుకోవడమనే బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆలోచనలను న్యాయ వ్యవస్థ గమనిస్తుందని అన్నారు. కొడుకు తప్పు చేసినట్లుగా చూపించే కేసులో తండ్రిని ముద్దాయిగా చూపాలనుకోవడమనేది వ్యక్తిగత నేర భాధ్యత అనే రాజ్యాంగ సూత్రానికి విరుద్ధమని అన్నారు. విచారణ పూర్తి కాకముందే రాజకీయ తీర్పులివ్వడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. బహుజన రాజ్యాధికారమే లక్ష్యమని రాజకీయాల్లో ప్రవేశించి, దేవుళ్లను పూజించవద్దని, అగ్రవర్ణాలతో అంటకాగరాదని తప్పుడు ప్రచారాలు చేసి బడుగు బలహీన వర్గాలకు చెందిన దళితులను, బహుజనులను విడదీసే ప్రయత్నం చేసిన చరిత్ర ప్రవీణ్ కుమార్ దని విమర్శించారు. గతంలో బీఎస్పి లో ఉన్నప్పుడు కేసీఆర్ ను, కేటీఆర్ ను తిట్టి మళ్ళీ అదే పార్టీ లో బానిస బతుకుతున్న ప్రవీణ్ కు విశ్వసనీయత లేదని అన్నారు. భగీరథ్ కేసులో ప్రవీణ్ కుమార్ అత్యుత్సాహన్ని తగ్గించుకొని రాష్ట్రం లో జరుగుతున్న ఎన్నో అన్యాయాలపై స్పందించి భాదితులకు న్యాయం చేసే మేధావి గా ఉండాలే తప్ప, బీఆర్ఎస్ పార్టీ కి బానిస గా మారొద్దని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ కేసులు ఎందుకు పెరుగుతున్నాయి..



గత దశాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా అనేక వ్యాధులు పెరుగుతున్నాయి. వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణ చాలా ముఖ్యం. ఎందుకంటే క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి శరీరంలోని ఏ భాగానైనా రావచ్చు. రక్తంలో క్యాన్సర్ వస్తే దానిని బ్లడ్ క్యాన్సర్ అంటారు. పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరిలో బ్లడ్ క్యాన్సర్ కేసులు వస్తుంటాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. గత దశాబ్దంలో బ్లడ్ క్యాన్సర్ కేసులు 20 శాతం పెరిగాయి. బ్లడ్ క్యాన్సర్ రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. వీటిలో రక్తంలో కణాలు వేగంగా పెరగడం, వయసు పెరగడం, ఈబీవీ వైరస్, బెంజీన్‌కు గురికావడం ప్రధానమైనవి. బ్లడ్ క్యాన్సర్‌లో చాలా రకాలు ఉన్నాయి. లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా, మైలోప్రొలిఫెరేటివ్ నియోప్లాజమ్ వివిధ రకాల రక్త క్యాన్సర్. రక్త క్యాన్సర్ లక్షణాలు పదేపదే జ్వరం రావడం చల్లని అనుభూతి స్థిరమైన అలసట బలహీనతజి రాత్రి చెమటలు కడుపు నొప్పి తలనొప్పిజి శ్వాసకోస ఇబ్బంది లుకేమియా చికిత్స మారింగో ఆసియా హాస్పిటల్‌లోని హెమటాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విభాగంలో డాక్టర్ మీట్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో బ్లడ్ క్యాన్సర్ కేసులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. దాని చికిత్స కోసం బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ కూడా చేస్తారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 2,500 నుండి 3,000 బీఎంటీలు చేస్తున్నారు. వీటి సంఖ్య పెరిగింది. కానీ నేటికీ భారతదేశంలో కేవలం 10% జనాభాకు మాత్రమే రక్త సంబంధిత వ్యాధుల లక్షణాలు, చికిత్స గురించి తెలుసు. రక్త రుగ్మతలు క్యాన్సర్ ప్రాణాంతక రూపాలలో ఒకటి. ఇది జీవిత నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ద్వారా ఈ వ్యాధులను శాశ్వతంగా నయం చేయవచ్చుని ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. బీఎంటీ ఎలా జరుగుతుంది? బీఎంటీతో అనేక రకాల సమస్యలు నయమవుతాయి. ఇది రక్త క్యాన్సర్, తలసేమియా, కొన్ని స్వయం ప్రతిరక్షక రుగ్మతలను కూడా నయం చేస్తుంది. ఇది కాకుండా బీఎంటీ మెదడు కణితులకు కూడా ఉపయోగించబడుతుంది. బీఎంటీ అవసరమయ్యే రోగులలో 6 నెలల వయస్సు నుండి ప్రతి నెలా రక్తమార్పిడి చేయించుకునే వారు ఉంటారు. ఇది కాకుండా, రక్తహీనత రోగులు, అలసట, నిరంతర జ్వరం లేదా శరీరంపై రక్తస్రావం మచ్చలతో బాధపడుతున్న వ్యక్తులు కూడా బీఎంటీతో చికిత్స పొందవచ్చు.

# అప్పులు తీర్చే మార్గం లేక అన్నదాత ఆత్మహత్య...!

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి



**బెజ్జంకి, మే22(ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం ఎర్రవెల్లి వాడం చిలాపూర్‌పల్లికి చెందిన గుంటి బాలయ్య అనే రైతు అప్పుల బాధ తాళలేక ఇటీవల ఆత్మహత్య చేసుకోగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మృతుడి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. బాలయ్య తనకున్న రెండెకరాలతో పాటు మరో 5 ఎకరాలు కౌలుకు తీసుకుని పంటవేయగా సాగులో నష్టం వాటిల్లింది. మరోవైపు బాలయ్య తల్లి అనారోగ్యం పాలై దవాఖాన ఖర్చు పది లక్షల వరకు కావడంతో పెరిగిన అప్పులు తీర్చే మార్గం లేక బాలయ్య ఆత్మహత్య చేసుకోవడంతో ఇంటి పెద్దదిక్కు చనిపోయి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించడం రసమయిని కలచివేసింది. అప్పుల బాధ తాళలేక బాలయ్య ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తూ బాధిత రైతు కుటుంబానికి రసమయి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతుడి కుటుంబానికి తగిన నష్టపరిహారంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు దీటి బాలనర్సు, పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, ఎలా శేఖర్ బాబు, శ్రీను తదితరులు పరామర్శలో రసమయి వెంట ఉన్నారు.

# డార్క్ చాక్లెట్‌తో మీకు తెలియని ప్రయోజనాలు ఎన్నో..!



డార్క్ చాక్లెట్.. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించాయి. ఆరోగ్యంతో పాటు అందానికి కూడా డార్క్ చాక్లెట్ మేలు చేస్తుంది. డార్క్ చాక్లెట్ లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మన మెదడు పనితీరును, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అంతేకాదు, డార్క్ చాక్లెట్లను తినడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. డార్క్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తగినంత మోతాదులో తినడం వల్ల ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్ కేలరీలతో నిండి ఉన్నప్పటికీ ఇది బరువు తగ్గడానికి అనుకూలంగా ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ లెవల్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్‌లో అధిక మొత్తంలో ఉండే మెగ్నీషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డయాబెటీస్ పేషెంట్లకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి. డార్క్ చాక్లెట్ ను తింటే ఆకలి కంట్రోల్ అవుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే థియో బ్రోమిన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. డార్క్ చాక్లెట్‌లో ఉండే మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు శరీర నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ చాక్లెట్లను తింటే మన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలను కూడా తగ్గించుకోవచ్చు.


### తలనొప్పి ఇబ్బంది పెడుతుంటే..?

# ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!



కొంతమందికి శరీరం డీహైడ్రేట్ అయినప్పుడు తలనొప్పిని ఎదుర్కొంటారు. కాబట్టి నీళ్లు ఎక్కువగా తాగాలి. తలనొప్పికి ప్రధాన కారణాలలో ఒకటి డీహైడ్రేషన్. మీరు హైడ్రేటెడ్ గా ఉండటానికి, తలనొప్పిని నివారించడానికి రోజంతా తగినంత నీరు తాగాలని గుర్తించుకోండి. నుదిటికి లేదా మెడ వెనుక భాగంలో కూల్ కంప్రెస్‌ని అప్లై చేయడం వల్ల తలనొప్పి తీవ్రత తగ్గుతుంది. చల్లని అనుభూతి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. అసౌకర్యాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది నుదుటికి రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. వేసవిలో ఆహారం మార్చుకోండి. నీరు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఇది గొప్ప మార్గం. ప్రకాశవంతమైన లైట్లు, వేడి తలనొప్పిని పెంచుతుంది. కాబట్టి, విశ్రాంతి తీసుకోవడానికి నిశ్శబ్దమైన, చీకటి గదిలో విశ్రాంతి తీసుకోండి. లైట్లు డిమ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. లావెండర్ ఆయిల్ తలనొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని కోసం, టిష్యూ పేపర్‌పై కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ పోసి, దాని సువాసనను పీల్చుకోండి. పిప్పరమింట్ ఆయిల్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడే కూలింగ్ గుణాలను కలిగి ఉంటుంది. సున్నితంగా, మీ నుదిటిపై కొన్ని చుక్కల పిప్పరమెంటు నూనెను మసాజ్ చేయడం వల్ల రిఫ్రెష్ అనుభూతిని అందిస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది. అల్లం తలనొప్పి నుండి ఉపశమనం కలిగించే ఏకైక మసాలా. దీని కోసం, అల్లం రసం, నిమ్మరసం సమంగా కలుపుకుని తాగటం వల్ల కూడా వేడి కారణంగా తలెత్తిన తలనొప్పి తగ్గిపోతుంది. హెర్బల్ టీలు తాగడం వల్ల కూడా తలనొప్పిని నివారించవచ్చు.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా? అయితే కాసిన్ని ఖర్జూరాలు తినండి..



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా



ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెడిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

# వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట.. ఇక మీ ఇష్టం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్ఫరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.



## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి



పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్ఫరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరొకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.

# కోల్‌కతా ఇంకా ప్లేఆఫ్ రేసులోనే..

## స్పోర్ట్స్

ఈడెన్ గార్డెన్స్ వేదికగా తాజాగా ముంబయి ఇండియన్స్?తో జరిగిన మ్యాచ్?లో కోల్?కతా నైట్?రైడర్స్ జట్టు విజయం సాధించింది. ముంబయి నిర్దేశించిన 148 పరుగుల లక్ష్యాన్ని కోల్?కతా కేకేఆర్ 6 వికెట్లు కోల్పోయి 18.5 ఓవర్లలో ఛేదించింది. కేకేఆర్ బ్యాటర్లలో మనీశ్ పాండే (45 పరుగులు), రోమన్ పావెల్ (30 బంతుల్లో, 40 పరుగులు) రాణించారు. తాజా విజయంతో కోల్?కతా ప్లేఆఫ్స్ రేసులో నిలిచింది. ఇప్పటికీ ఆ జట్టుకు అవకాశాలు ఉన్నాయి. అదెలాగో చూద్దాం! ప్రస్తుత సీజన్?లో కేకేఆర్?కు ఇది ఆరో విజయం. ఇప్పటిదాకా 13 మ్యాచ్?లు ఆడగా, ఆరింట్లో నెగ్గిన కోల్?కతా అన్నే మ్యాచ్?ల్లో ఓడిపోయింది. ఇంకో మ్యాచ్ (పంజాబ్?తో) వర్షం కారణంగా రద్దు అయ్యింది. దీంతో కేకేఆర్ ప్రస్తుతం పట్టికలో 13 పాయింట్లతో ఆరో స్థానంలోకి దూసుకొచ్చింది. నెట్?రన్?రేట్? (ం0.011) పాజిటివ్?లో ఉండడం కలిసొచ్చే విషయం.కేకేఆర్?తో పాటుగా రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్ కూడా రేసులోనే ఉన్నాయి. దీంతో ఒక్క బెర్త్ కోసం ఐదు జట్ల మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. రేసులో ఉన్న టీమ్స్ అన్నీ ఈ లీగ్?లో ఇంకొక్క మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ క్రమంలోనే కోల్?కతా తమ చివరి మ్యాచ్? మే 24న దిల్లీ క్యాపిటల్స్?తో ఈడెన్ గార్డెన్స్‌లో ఆడనుంది. అయితే దిల్లీ, చెన్నై కంటే కేకేఆర్?కు కొద్ది శాతం ఎక్కువగా ఛాన్స్



ఉంది.కోల్?కతా తమ ఆఖరి మ్యాచ్?లో దిల్లీని కచ్చితంగా ఓడించాలి. దీంతో తమ ఖాతాలో 15 పాయింట్లు ఉంటాయి. అప్పుడు ముంబయిపై రాజస్థాన్ రాయల్స్, లఖ్?నవూపై పంజాబ్ కింగ్స్ తమతమ చివరి లీగ్ మ్యాచ్‌ల్లో ఓడిపోవాలి. అప్పుడు ఈ రాజస్థాన్ (14), పంజాబ్ (13) పాయింట్ల వద్దే ఆగిపోతాయి. అలాగే చెన్నై లాస్ట్ మ్యాచ్ ఫలితంపై ఆధారపడకుండానే కేకేఆర్ క్వాలిఫై అవ్వవచ్చు!ఒకవేళ వర్షం లేదా మరే ఇతర కారణం చేతనైనా కేకేఆర్ చివరి మ్యాచ్ రద్దయితే ఒక పాయింట్ వస్తుంది. దీంతో కోల్‌కతా 14, దిల్లీ 13 పాయింట్లతో లీగ్?ను ముగిస్తాయి. అప్పుడు కోల్?కతా ప్లేఆఫ్స్ అవకాశాలు ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటాయి. అప్పుడు నెట్?రన్?రేట్ కీలకం అవుతుంది. ఒకవేళ రాజస్థాన్ తమ చివరి మ్యాచ్‌లో నెగ్గితే మాత్రం పరిస్థితి వేరుగా ఉంటుంది. ఆ జట్టే 16 పాయింట్లతో నేరుగా ప్లేఆఫ్స్?కు దూసుకెళు_ంది. అప్పుడు పంజాబ్?తో సహా, కేకేఆర్, దిల్లీ, చెన్నై ఒకేసారి రేసు నుంచి నిష్క్రమిస్తాయి. అది తేలాలంటే మే 24 దాకా ఆగాల్సిందే. ఆ రోజు ముంబయిని రాజస్థాన్ ఢీకొట్టనుంది. ఈ మ్యాచ్ ఫలితం వచ్చేదాకా ప్లే ఆఫ్స్ రేసుపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంటుంది. మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 147 పరుగులు చేసింది. కర్బిన్ బోష్ 32, హార్దిక్ పాండ్య 26, తిలక్ వర్మ 20 పరుగులు చేశారు. కోల్‌కతా బౌలర్లలో సౌరభ్ దూబే, గ్రీన్, కార్తిక్ త్యాగి తలో రెండు వికెట్లు తీశారు. 148 పరుగుల లక్ష్యాన్ని కోల్‌కతా జట్టు 18.5 ఓవర్లలో ఛేదించింది. కేకేఆర్ బ్యాటర్లలో మనీశ్ పాండే 45, పావెల్ 40, రహానే 21 పరుగులు చేశారు. ముంబయి బౌలర్లలో బోష్ మూడు, దీపక్ చాహర్, బుమ్రా, గజన్‌ఫర్ తలో వికెట్ తీశారు.



## అకిబ్ నబీకి దక్కని చోటు!

ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నీ రంజీ ట్రోఫీ కంటే ఐపీఎలే ఎక్కువ అనే విషయం మరోసారి స్పష్టమైంది. అఫ్గానిస్థాన్‌తో సొంతగడ్డపై జరిగే ఏకైక టెస్ట్‌కు సెలెక్టర్లు భారత జట్టును ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిదే. అయితే ఈ జట్టులో జమ్మూకశ్మీర్ పేస్ సంచలనం అకీబ్ నబీకి చోటు దక్కకపోవడం విస్మయానికి గురి చేసింది.రంజీ ట్రోఫీలో అతను 60 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలవడంతో పాటు తన జమ్మూ కశ్మీర్ జట్టు విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన అతనికి కాస్ట్‌లీ ఐపీఎల్ కాంట్రాక్ట్‌ను తెచ్చిపెట్టింది. కానీ భారత టెస్ట్ టీమ్‌లో చోటు సంపాదించడానికి మాత్రం ఇది సరిపోదని తేలింది. దేశవాళీ క్రికెట్‌లో అత్యుత్తమ రెడ్-బాల్ బౌలర్‌గా నిరూపించుకున్నా.. దిగ్గజ జట్లను ఓడించి తమ రాష్ట్రానికి రంజీ ట్రోఫీని అందించినా.. కీలక మ్యాచ్‌ల్లో అత్యధిక వికెట్లు పడగొట్టినా.. భారత టెస్ట్ జట్టులో మాత్రం అతనికి చోటు దక్కలేదు. ఐపీఎల్‌లో ఆశించిన స్థాయిలో రాణించకపోవడం.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మద్దతు లేదన్న కారణాలతో అకీబ్ నబీని పక్కనపెట్టినట్లు అర్థమవుతోంది.భారత గడ్డపై ఆడేటప్పుడు పేసర్ల అవసరం అంతగా ఉండదని, అందుకే నబీని ఎంపిక చేయలేదని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు. విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు అతనికి కచ్చితంగా అవకాశం ఉంటుందని తెలిపాడు. కానీ పంజాబ్ పేసర్ గుర్నూర్ బ్రార్ ఎంపిక చేసి, నబీని పక్కన పెట్టడం తీవ్ర విమర్శలకు దారితీసింది.రంజీ ట్రోఫీలో గర్నూర్ బ్రార్ ఏడు మ్యాచ్‌ల్లో 21.26 సగటుతో 23 వికెట్లు పడగొట్టాడు. నబీ ప్రదర్శనతో పోలిస్తే ఇది చాలా తక్కువ. కానీ ఆస్ట్రేలియా పర్యటనలో భారత్-ఏ తరఫున గర్నూర్ బ్రార్.. పింక్‌బాల్ టెస్ట్‌లో 8 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా బౌన్స్‌కు అనుకూలించే పిచ్‌లపై అతను చెలరేగాడు.ఒత్తిడిలోనూ నిలకడగా రాణించే సామర్థ్యం ఉండటంతో పాటు సౌతాఫ్రికా వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్‌కు సిద్ధం చేయాలనే ఉద్దేశంతో గర్నూర్ బ్రార్‌ను ఎంపిక చేసినట్లు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు. 'గత సీజన్నరగా గుర్నూర్ నిలకడగా రాణిస్తున్నాడు. పొడవైన వ్యక్తి కావడంతో అతని బౌలింగ్‌లో మంచి పేస్ ఉంది. వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని కొత్త బౌలర్లను సిద్ధం చేయాలనుకుంటున్నాం. ఆ ప్రణాళికల్లో భాగంగానే బ్రార్‌ను ఎంపిక చేశాం.'అని అజిత్ అగార్కర్ పేర్కొన్నాడు. అంతేకాకుండా బ్రార్‌కు భారత టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మద్దతు ఉంది. బ్రార్ ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్నాడు. అక్కడ అతను ఆశిష్ నెహ్రా పర్యవేక్షణలో మరింత రాటు దేలుతున్నాడు. అగార్కర్ వివరణ సమర్థవంతంగానే ఉన్నా.. అకీబ్ నబీని ఎంపిక చేయకపోవడం మాత్రం తీవ్ర చర్చనీయాంశమైంది. మరోసారి రంజీ క్రికెట్‌కు సెలెక్టర్లు విలువ ఇస్తలేరనే వాదన చర్చనీయాంశమైంది. రంజీ క్రికెట్‌లో టాప్ వికెట్ టేకర్‌కు భారత జట్టులో చోటు దక్కకపోతే.. ఆ టోర్నీకి ఉన్న విలువ ఏంటి? అని క్రికెట్ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.

## ఐపీఎల్ రికార్డులను బద్దలు కొట్టిన వైభవ్ సూర్యవంశీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన రికార్డుల పరంపరను కొనసాగిస్తున్నాడు. జైపూర్‌లో లక్నో సూపర్ జెయింట్స్ విధించిన 221 పరుగుల భారీ టార్గెట్‌ను ఛేదించే క్రమంలో సూర్యవంశీ కేవలం 38 బంతుల్లోనే 93 పరుగులతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలోనే ఒక ఐపీఎల్ సీజన్ లో 500 పరుగుల మార్కును అందుకున్న అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు 2018 లో ఢిల్లీ డెర్‌డెవిల్స్ తరపున 20 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించిన రిషభ్ పంత్ రికార్డును ఈ యువ ఆటగాడు అధిగమించాడు. ప్రస్తుత ఎడిషన్‌లో కనీసం 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్లలో 236.3 అత్యధిక స్ట్రైక్ రేట్‌తో సూర్యవంశీ మొదటి స్థానంలో నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ ద్వారా ఒకే ఐపీఎల్ సీజన్ లో 50 సిక్సర్లు బాదిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్ర సృష్టించాడు.

## రఘువంశీపై వరుణ్ చక్రవర్తి తీవ్ర ఆగ్రహం

ఐపీఎల్ 2026లో భాగంగా ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తీవ్ర ఉత్కంఠతో పాటు స్టేడియంలో హైవోల్టేజ్ డ్రామాకు వేదికైంది. ముంబై ఇన్నింగ్స్ సమయంలో కేకేఆర్ ప్లేయర్ల మధ్య జరిగిన ఓ పొరపాటు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఫామ్‌లో ఉన్న ముంబై బ్యాటర్ తిలక్ వర్మ ఇచ్చిన ఓ సులువైన క్యాచ్‌ను కేకేఆర్ ఫీల్డర్లు నేలపాలు చేశారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఆ క్యాచ్‌ను రెండు చేతులతో సురక్షితంగా అందుకునే సమయానికి వికెట్ కీపర్ అంగ్క్రిష్ రఘువంశీ చేసిన అత్యుత్సాహం వల్ల ఆ క్యాచ్ చేజారింది.ఫీల్డింగ్ సమయంలో వరుణ్ చక్రవర్తి క్యాచ్ కోసం ముందే కాల్ ఇచ్చినప్పటికీ.. అంగ్క్రిష్ రఘువంశీ బంతిని క్యాచ్ పట్టుకోవడానికి వరుణ్ వైపు దూకాడు. ఈ క్రమంలో ఇద్దరు గట్టిగా ఢీకొనడంతో వరుణ్ చక్రవర్తి చేతుల్లో పడిన బంతి కాస్తా కిందపడిపోయిది. తాను పట్టుకున్న క్యాచ్ ను కీపర్ నిర్లక్ష్యం వల్ల చేజార్చుకోవాల్సి రావడంతో వరుణ్ చక్రవర్తి స్టేడియంలోనే రఘువంశీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ ఊహించని ఘర్షణ, డ్రామాను చూసి స్టేడియంలోని అభిమానులతో పాటు టీవీ ప్రేక్షకులు సైతం షాక్‌కు గురయ్యారు.అయితే ఈ క్యాచ్ డ్రాప్ వల్ల కేకేఆర్ జట్టుకు పెద్దగా నష్టం జరగలేదు. లభించిన లైఫ్ లైన్‌ను ముంబై బ్యాటర్ తిలక్ వర్మ అస్సలు ఉపయోగించుకోలేకపోయాడు. ఈ సీజన్‌లో ఇప్పటికే ఓ అద్భుతమైన సెంచరీతో ఫామ్‌లో ఉన్న తిలక్.. ఈ మ్యాచ్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. కేవలం 20 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. తిలక్ వర్మ తక్కువ పరుగులు చేయడం ఒకెత్తయితే.. టీ20 మ్యాచ్‌లో వన్డే కంటే ఘోరంగా అత్యంత నిదానంగా బ్యాటింగ్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తిలక్ వర్మ ఈ 20 పరుగులు చేయడానికి ఏకంగా 32 బంతులు ఆడాడు, దీనితో తిలక్ వర్మ స్ట్రైక్ రేట్ కేవలం 62.5 గా నమోదైంది.ఈ మ్యాచ్‌తో తిలక వర్మ ఐపీఎల్ చరిత్రలోనే ఓ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో 30 కంటే ఎక్కువ బంతులు ఆడి ఇంత తక్కువ స్ట్రైక్ రేట్ నమోదు చేయడం దాదాపు 14 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి. ఇంతకుముందు మే 2012లో జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్ మైఖేల్ హస్సీ 32 బంతుల్లో కేవలం 19 పరుగులు చేశాడు (స్ట్రైక్ రేట్ 59.37). మళ్లీ ఇన్నాళ్లకు తిలక్ వర్మ అంతటి పేలవమైన ప్రదర్శన చేయడంతో, ఇది అతని టీ20 కెరీర్‌లోనే ఒక పెద్ద మైనస్‌గా మిగిలిపోనుంది.





## సీఎస్‌కే ఆటగాళ్ల జేబులను తనిఖీ చేస్తా

### గుజరాత్ వైస్ కెప్టెన్ రషీద్ ఖాన్ సరదా హెచ్చరిక

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 లీగ్ దశ ముగింపునకు రావడంతో ప్లేఆఫ్స్ రేసు క్లైమాక్స్‌కు చేరింది. మే 21న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ , చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తమ చివరి లీగ్ మ్యాచ్‌లో తలపడుతున్నాయి. అయితే, ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ కంటే ముందే ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య జరిగిన ఒక ఫన్నీ చాటింగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. సీఎస్‌కే ఆటగాళ్లు మైదానంలోకి వస్తే వారి జేబులను తనిఖీ చేస్తానంటూ గుజరాత్ వైస్ కెప్టెన్, ఆఫ్ఘన్ స్టార్ రషీద్ ఖాన్ సరదాగా హెచ్చరించడం క్రికెట్ వర్గాల్లో నవ్వులు పూయిస్తోంది. ఈ సీజన్ ఐపీఎల్‌లో సెంచరీ లేదా హాఫ్ సెంచరీ కొట్టినా, లేదంటే వికెట్ తీసినా.. ఆటగాళ్లు తమ జేబులో నుంచి ఒక చిన్న కాగితం ముక్క తీసి కెమెరాలకు చూపిస్తూ సెలబ్రేట్ చేసుకోవడం ఒక కొత్త ట్రెండ్‌గా మారింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ అభిషేక్ శర్మ ఈ సీజన్‌లో సెంచరీ కొట్టిన తర్వాత తొలిసారిగా ఇలాంటి చీటీని చూపిస్తూ తన కుటుంబానికి సందేశం ఇచ్చాడు. ఆ తర్వాత ముంబై ఇండియన్స్ ప్లేయర్ రఘు శర్మ తన మొదటి వికెట్ తీశాక జై శ్రీరామ్ అని రాసి ఉన్న నోట్‌ను ప్రదర్శించాడు. లక్నో పేసర్ ఆకాష్ సింగ్ కూడా సీఎస్‌కేపై 3 వికెట్లు తీసి ఇలాంటి మోటివేషనల్ నోట్ చూపించాడు.ఈ చీటీల సెలబ్రేషన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ యువ బ్యాటర్ ఉర్విల్ పటేల్ కూడా చేరిపోయాడు. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది, ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ రికార్డును సమం చేసిన ఉర్విల్.. అనంతరం జేబులో నుంచి ఒక పేపర్ తీసి ఆ ఇన్నింగ్స్‌ను తన తండ్రికి అంకితం ఇచ్చాడు. నిన్ననే ముంబై, కోల్‌కతా మ్యాచ్‌లో దీపక్ చాహర్ సైతం ఒక వికెట్ తీశాక, జేబులో నుంచి సరదాగా ఏమీ లేని ఖాళీ చేతిని తీసి కెమెరాకు చూపిస్తూ ఈ ట్రెండ్‌ను తెగ వెక్కిరించాడు.గుజరాత్ టైటాన్స్ అధికారికంగా షేర్ చేసిన వీడియోలో రషీద్ ఖాన్.. సీఎస్‌కే బ్యాటర్ ఉర్విల్ పటేల్‌ను ఆటపట్టించాడు. "రేపు నువ్వు బ్యాటింగ్‌కు వచ్చేటప్పుడు నీ జేబుల్లో ఏమైనా నోట్స్ ఉన్నాయేమో నేను పర్సనల్‌గా చెక్ చేస్తా తమ్ముడూ" అని రషీద్ అనడంతో అక్కడ నవ్వుల జల్లు కురిసింది. కేవలం ఉర్విల్ మాత్రమే కాదు, సీఎస్‌కే మిడిలార్డర్ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ కూడా ఇలాంటి ప్లాన్లలోనే ఉంటాడని, వారిద్దరిపై తాను కన్నేసి ఉంచుతానని రషీద్ ఖాన్ సరదాగా వార్నింగ్ ఇచ్చాడు.ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ 13 మ్యాచ్‌ల్లో 16 పాయింట్లతో ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై అయి ప్రశాంతంగా ఉంది. ఈ మ్యాచ్ గెలిచి టాప్-2 లో నిలవాలని చూస్తోంది. కానీ, రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలోని చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి మాత్రం చాలా దారుణంగా ఉంది. 13 మ్యాచ్‌ల్లో కేవలం 12 పాయింట్లతో 7వ స్థానంలో ఉన్న సీఎస్‌కే.. ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే ఈ మ్యాచ్‌లో భారీ తేడాతో గెలవడమే కాకుండా, పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తమ చివరి మ్యాచ్‌ల్లో ఓడిపోవాలని ప్రార్థించాల్సి ఉంటుంది.

# మహమ్మద్ షమీకి కోర్టులో భారీ ఊరట

ఐపీఎల్ 2026లో బిజీగా ఉన్న టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీకి కోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన భార్య హసీన్ జహాన్ దాఖలు చేసిన ఓ వివాదాస్పదన కేసులో న్యాయస్థానం షమీని నిర్దోషిగా ప్రకటిస్తూ సంచలన తీర్పునిచ్చింది. భార్య హసీన్ జహాన్ గతంలో మహమ్మద్ షమీపై చెక్ బౌన్స్ కేసు దాఖలు చేసింది. షమీ తనకు ఇచ్చిన లక్ష రూపాయల విలువైన చెక్ బ్యాంకులో బౌన్స్ అయిందంటూ ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ కేసు గత నాలుగేళ్లుగా కోల్‌కతాలోని అలీపూర్ కోర్టులో విచారణలో ఉంది. ఇరుపక్షాల వాదనలను విన్న అలీపూర్ కోర్టు.. తుది తీర్పును వెల్లడిస్తూ మహమ్మద్ షమీపై ఉన్న చెక్ బౌన్స్ ఆరోపణలను కొట్టివేసింది. ఆయనను ఈ కేసు నుంచి పూర్తిగా విముక్తుడిని చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ అజయ్ కుమార్ ముఖర్జీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ వివాదం పూర్తిగా పరిష్కారం అయ్యేంతవరకు హసీన్ జహాన్ ఖర్చుల నిమిత్తం నెలకు రూ.1.5 లక్షలు, అలాగే వారి కుమార్తెకు రూ.2.5 లక్షల చొప్పున చెల్లించాలని న్యాయస్థానం పేర్కొంది. ఒకవేళ మహమ్మద్ షమీ తన కూతురు అదనపు అవసరాల కోసం తన స్వచ్ఛంద నిర్ణయంతో ఇంకా ఎక్కువ మొత్తాన్ని ఇవ్వాలనుకుంటే.. దానికి ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. కాగా గతేడాది జస్టిస్ అజయ్ కుమార్ ముఖర్జీ భార్య, కుమార్తె భృతి కోసం షమీ నెలకు రూ.4 లక్షలు ఇవ్వాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హసీన్ జహాన్ తనకు రూ.4 లక్షలకు బదులుగా రూ.10 లక్షల భృతి కావాలని న్యాయస్థానంలో డిమాండ్ చేసింది.మరోవైపు మహమ్మద్ షమీ ప్రస్తుతం ఐపీఎల్ 2026 సీజన్లో లక్నో జట్టు తరఫున



ఆడుతున్నాడు. అయితే ఈ లీగ్‌లో ఆయన ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. ఈ సీజన్లో మహమ్మగ్ షమీ ఇప్పటివరకు సగటు ప్రదర్శనతోనే సరిపెట్టుకున్నాడు. ఆడిన 12 మ్యాచ్‌లలో కేవలం 10 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. లక్నో యాజమాన్యం మహమ్మద్ షమీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ.. ఆయన తన బౌలింగ్‌తో అంతగా ఆకట్టుకోలేకపోయాడు. ఇలాంటి మైదానంలో గడ్డు కాలం నడుస్తున్న తరుణంలో న్యాయస్థానం నుంచి చెక్ బౌన్స్ కేసులో సానుకూల తీర్పు రావడం షమీకి మానసికంగా పెద్ద ఊరటనిచ్చింది.

# విశ్వజి



## దుర్వాసన దూరం..

గుట్కాలు తినేవారిలో, మద్య పానం-ధూమపానం చేసేవారిలో నోటి దుర్వాసన ఎక్కువగా కనిపిస్తుంది. దంతధావనం సరిగ్గా చేయపోయినా.. ఈ సమస్య వేధిస్తుంది. కానీ, కొందరిలో ఏ దురలవాట్లూ లేకపోయినా.. రోజుకు రెండుసార్లు బ్రష్ చేసినా.. నోటి నుంచి చెడువాసన వస్తుంటుంది. ఇది నలుగురిలో తీవ్రమైన ఇబ్బందికి గురిచేస్తుంది. కాబట్టి, నోటి దుర్వాసనను దూరం చేసే కొన్ని ఇంటి చిట్కాలను నిపుణులు వివరిస్తున్నారు. నోటిలో పేరుకుపోయే బ్యాక్టీరియా, ఇతర ఆరోగ్య సమస్యలు.. నోటి దుర్వాసనకు ప్రధాన కారణాలు. కాబట్టి, రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడంతోపాటు ఫ్లాస్ చేయడం, నాలుకపై బ్యాక్టీరియాను తొలగించుకోవడం ముఖ్యం. నోటి దుర్వాసనను కలిగించే బ్యాక్టీరియాను ఉప్పు నీటితో పుక్కిలించడం ద్వారా నిర్మూలించవచ్చు. బేకింగ్ సోడాలో యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. దీనిని మౌత్ వాష్‌గా వాడితే మంచి ఫలితాలు ఉంటాయి. నోరు పొడిబారినా.. దుర్వాసన వేస్తుంది. కాబట్టి, ఈ సమస్య నుంచి బయట పడటానికి నీళ్లు ఎక్కువగా తాగండి. దాంతో, శరీరం హైడ్రేటెడ్‌గా ఉండి, నోటి ఆరోగ్యం బాగుంటుంది. శ్వాసను తాజాగా ఉంచడంలో తులసి, పుదీనా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి. రాత్రిపూట విధులు నిర్వహించే సమయంలో.. తులసి, పుదీనా ఆకులను నమలండి. ఆపిల్, క్యారెట్లు, పుచ్చకాయలు, పైనాపిల్ వంటి పండ్లు.. నోటి దుర్వాసనను తగ్గిస్తాయి. నోటిలో బ్యాక్టీరియాను తొలగించడం, లాలాజల ఉత్పత్తిని పెంచడంలో ముందుంటాయి. అయినా.. సమస్య అలాగే ఉంటే దంతవైద్యులను సంప్రదించండి.

## నిద్ర రావట్లేదా?

వృద్ధుల్లో నిద్రలేమి సాధారణ సమస్యగా మారింది. నిద్ర మాత్రలు తాత్కాలిక ఉపశమనాన్ని అందించినా.. తరచుగా వాడితే దుష్ప్రభావాల ప్రమాదం ఉంటుంది. ఇందుకు నిపుణులు సిఫారసు చేస్తున్న ఒక సులభమైన చిట్కా.. క్రమం తప్పని శారీరక శ్రమ. వయసు పెరిగేకొద్దీ.. నిద్రను నియంత్రించే మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతుంది. అదనంగా ఆర్థరైటిస్, గుండె సమస్యలు, మందుల వాడకం వంటివి నిద్రకు భంగం కలిగిస్తాయి. దాంతో పెద్దవాళ్లు నిద్రపోవడంలో ఇబ్బంది పడుతుంటారు. రాత్రిపూట తరచుగా మేల్కొంటూ ఉంటారు. ఫలితంగా జ్ఞాపకశక్తి సమస్యలు, రోగ నిరోధక శక్తి తగ్గడం, మానసిక స్థితిలో మార్పులు లాంటి సమస్యలు ఎదురవుతాయి. వీటినుంచి బయటపడాలంటే.. వృద్ధుల్లో నిద్ర సమస్యలను నివారించాలి. అందుకు 'వ్యాయామం' చక్కని పరిష్కారం చూపుతుంది. వ్యాయామంతో నిద్ర... చిన్నచిన్న వ్యాయామాలతోనూ కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్) స్థాయులు తగ్గుతాయి. దాంతో ఒత్తిడి, ఆందోళన దూరమవుతుంది. మనసు విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడుతుంది. వ్యాయామం.. జీవ గడియారాన్ని రీసెట్ చేస్తుంది. ముఖ్యంగా ఉదయంపూట ఆరుబయట నడక వల్ల.. శరీరానికి సహజమైన సూర్యకాంతి అందుతుంది. ఇది రాత్రిపూట మెలటోనిన్ ఉత్పత్తిని పెంచుతుంది. మితమైన వ్యాయామంతో శరీరం ఆరోగ్యకరమైన రీతిలో అలసిపోతుంది. ఫలితంగా.. రాత్రిపూట మంచి నిద్రపట్టేస్తుంది. సాయంత్రాల్లో ఓ మోస్తరు యోగాసనాలు వేయడం వల్ల.. శరీరానికి తగినంత విశ్రాంతి లభిస్తుంది. రాత్రి గాఢనిద్రలోకి జారుకునేలా చేస్తుంది. నిరంతరం వ్యాయామం చేసే వృద్ధులు నాణ్యమైన నిద్రపోతారని ఇటీవలి అధ్యయనాలు వెల్లడించాయి. అయితే, పడుకునే రెండు గంటల ముందు వ్యాయామాలకు దూరంగా ఉండటమే మంచిది. వ్యాయామం.. కేవలం శారీరక ఆరోగ్యం కోసమే కాదు. ఇది పెద్దల్లో మనశ్శాంతిని పునరుద్ధరిస్తుంది.

# లైఫ్ ట్రాప్స్‌లో లవ్



ఈరోజుల్లో ప్రేమంటే? కాఫీ డేట్స్, రీల్స్, స్టోరీస్‌లో లవ్ వైబ్స్, షాపింగ్.. అంతేనా? నిజానికి బంధాలు అంత తేలికైనవి కావు. మీరు మనస్ఫూర్తిగా ఎవరినైనా ప్రేమిస్తే, ఆ బంధం మీకు సంతోషాన్ని ఇవ్వాలి. కానీ, కొన్నిసార్లు ప్రేమ పేరుతో విసిరే ఉచ్చులో మనం చిక్కుకుపోతుంటాం. పదేపదే మనకు సరిపోని వాళ్ల మాయలోనే పడిపోతుంటాం. అందుకు కారణం కూడా మన ఆలోచనలే కావడం విచిత్రం. మనలో కొన్ని 'లైఫ్ ట్రాప్‌లు' పనిచేస్తుంటాయి అని మీకు తెలుసా? బాల్యంలో మొదలయ్యే కొన్ని భావనలు పెద్దయ్యాక సంబంధాలను ప్రభావితం చేస్తాయి. డాక్టర్ జెఫ్రీ యంగ్ అనే సైకాలజిస్ట్ 'స్కీమా థియరీ'తో ఈ 'లైఫ్ ట్రాప్‌ల' గురించి ఏనాడో చెప్పారు. ఇవి మన ఆలోచనల్ని, నిర్ణయాల్ని ప్రభావితం చేస్తాయి. సరైన భాగస్వామిని ఎంచుకోవడంలో తప్పులు చేసేలా ప్రోత్సహిస్తాయి. చివరికి ఇంకేముంది హార్ట్‌బ్రేక్!! అమ్మాయిలు ముఖ్యంగా మూడు లైఫ్‌ట్రాప్‌ల వల్ల ఇబ్బందులు పడుతుంటారు. ఎమోషనల్ డిప్రివేషన్ (భావోద్వేగాల లేమి), అబాండన్‌మెంట్ (విడిచి వెళ్లిపోతారేమో అనే భయం), సెల్ఫ్ శాక్రిఫైస్ (స్వీయ త్యాగం). ఈ మూడు ధోరణుల వల్ల భాగస్వామి ఎంపికలో, ప్రేమను నిలబెట్టుకోవడంలో తప్పులు చేస్తుంటారు.

కావాల్సిన ప్రేమ దొరకదేమో?!

నాకు కావాల్సిన ప్రేమ దొరకడం లేదు!! వాళ్లు నన్ను ప్రేమించినా.. సరిగ్గా వ్యక్తపరచడం లేదు.. ఇలాంటి ఆలోచనలు మీలో ఉన్నాయా? చిన్నప్పుడు మీకు సరైన ఆప్యాయత దొరకలేదా? అమ్మానాన్నలు దూరంగా ఉన్నారా? వాళ్లు మీకు అన్నీ ఇచ్చినా, మీ మనసులో ఏం ఉందో అర్థం చేసుకోలేదా? అలాంటప్పుడు, మీరు భావోద్వేగాలు అంతగా వ్యక్తపరచని వ్యక్తులకే త్వరగా ఆకర్షితురాలు అవుతారు. చిన్నప్పటి నుంచి భావోద్వేగాల లేమితో సతమతమైన మీ మనసు.. మీ తరహా వ్యక్తిత్వం ఉన్నవారికే అట్రాక్ట్ అవుతుంది. కానీ, లేనిది వెతుక్కోవడమే కదా జీవితం! బాల్యం నుంచి దొరకని ఆప్యాయత భాగస్వామి నుంచి ఆశించడం తప్పు కాదు. కన్సర్న్ చూపించే వారిని కాదని, మీలా బోర్‌గా ఫీలయ్యే వాళ్ల వెంటపడితే.. చివరికి జీవితంలో భావోద్వేగాలు మృగ్యమైపోతాయి.

నన్ను వదిలేస్తారేమో?! ప్రేమించినవాడు వదిలేస్తాడేమో అన్న అనుమానం..

### వాళ్లు కాస్త దూరం జరిగినా ఆత్మరక్షణలో పడిపోవడం..

మీలో ఈ తరహా ఫీలింగ్స్ వస్తుంటే కొన్ని ప్రశ్నలు వేసుకోవాలి. చాలామంది తల్లిదండ్రులు ఎప్పుడూ ఒకేలా ఉండరు. పిల్లలంటే ప్రేమ ఉన్నప్పటికీ%ా% పరిస్థితులను బట్టి వాళ్ల అభిమానం వ్యక్తమవుతూ ఉంటుంది. కొన్నిసార్లు అతి గారాబం చేయడం, కొన్నిసార్లు మరీ ఎక్కువ నిర్లక్ష్యం చేయడం లాంటి పరిస్థితులు ఎదుర్కొన్న ఆడపిల్లల ఆలోచన కాస్త చిత్రంగా ఉంటుంది. ప్రేమలో అడుగుపెట్టినప్పటి నుంచి అనుమానాలు వాళ్లను పీడిస్తూ ఉంటాయి. భాగస్వామి ఏ కొంచెం స్పందించకపోయినా.. అతిగా స్పందిస్తుంటారు. ఎప్పుడూ అతణ్నే అంటిపెట్టుకొని ఉండటానికి ప్రయత్నిస్తుంటారు. మరింత గాఢమైన ప్రేమను ఆశిస్తూ ఉంటారు. ఈ భయం మీ నిబద్ధతను చూపించకపోగా, నిజమైన ప్రేమను కూడా అంగీకరించలేని పరిస్థితిలోకి నెట్టేస్తుంది.

ప్రాణం అయినా ఇస్తాను

నా భాగస్వామి సంతోషంగా ఉంటే చాలు.. వాళ్ల కోసంఏదైనా చేస్తాను..

పైకి చూస్తే ఇలా ఆలోచించడం గొప్ప విషయమే! ప్రేమంటే త్యాగమే!! కానీ, లవ్‌జర్నీలో ఇదో ప్రమాదకరమైన ట్రాప్. చిన్నప్పటి నుంచి ఇంట్లోవాళ్ల కోసం త్యాగాలకు అలవాటుపడిన ప్రాణమైతే మరీ ప్రమాదం. ఎదుటివ్యక్తిని సంతోషపర్చడానికి ఎలాంటి త్యాగాలకైనా సిద్ధపడుతుండటం అలవాటుగా చేసుకుంటారు. ఇక ప్రేమించిన వ్యక్తి కోసం విపరీత త్యాగాలకు పాల్పడుతుంటారు. సరైనోడు అయితే త్యాగం చేసినా కొంత ఫర్వాలేదు. కానీ, మీ బలహీనతను అలుసుగా తీసుకునే బాపతు ప్రేమికుడు ఎదురుపడితే.. మీ త్యాగాలకు విలువ ఉండదు సరికదా, కొన్నిసార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి కూడా రావొచ్చు. ఈ త్యాగశీలురు తమ భాగస్వామి నుంచి కూడా అదే తరహా త్యాగాలను ఆశిస్తే%ా% మీ ప్రేమ మొగ్గలోనే వాడిపోవడం ఖాయం. జెన్-జీ అమ్మాయిలు సోషల్ మీడియా, ఆన్‌లైన్ ప్రపంచంలో పెరుగుతున్నారు. వారికి బంధాలపై స్పష్టమైన అవగాహన ఉండటంలేదు. అపరిచితులతో తేలికగా కనెక్ట్ అవుతున్నారు. ఈ క్రమంలో బాల్యంలో ఎదురైన అనుభవాలు, మనసుకు తగిలిన గాయాలు.. ఈ సంబంధాలపై పడితే.. మరింత డేంజర్ జోన్‌లోకి వెళ్లే ప్రమాదం ఉంది. కాబట్టి, రిలేషన్‌లోకి ప్రవేశించడానికి ముందు.. మానసికంగా దృఢంగా ఉండాలి. ఎదుటివ్యక్తిని సరిగ్గా అంచనా వేయగలగాలి. అప్పుడే ఆరోగ్యకరమైన ప్రేమను పొందే అవకాశాలు ఉంటాయి.

# జుట్టుకు మునగాకు!

మునగ ఆకుల్లో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి అనేక శారీరక సమస్యలను దూరం చేస్తాయి. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటంలోనూ ముందుంటాయి. మునగాకులో ప్రొటీన్, ఫైబర్, విటమిన్ బి6, సి, ఐరన్, జింక్, క్యాల్షియం సమృద్ధిగా లభిస్తాయి. అవన్నీ జుట్టు సమస్యలకు చక్కటిపరిష్కారం చూపుతాయి. మునగాకుతో హెయిర్ ప్యాక్స్ తయారుచేసుకొని వాడితే.. అద్భుత ఫలితాలు కనిపిస్తాయి. తయారీ విధానం.. ఒక గిన్నెలో టేబుల్ స్పూన్ మునగాకు పొడి, టేబుల్ స్పూన్ ఉసిరి పొడిని తీసుకోవాలి. రెండిటినీ బాగా మిక్స్ చేసి.. కొద్దికొద్దిగా పెరుగు కలుపుతూ మెత్తని పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్లకు పట్టేలా జుట్టుకు ప్యాక్ వేసుకోవాలి. అరగంట సేపు అలాగే ఉంచి.. గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. అనేక ప్రయోజనాలు.. మునగాకులో యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఫంగల్ గుణాలు పుష్కలం. ఇవి జుట్టు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. వెంట్రుకలు ఒత్తుగా పెరిగేందుకు సాయపడతాయి. ఇందులో ఉండే జింక్.. జుట్టు కుదుళ్లలోని సీబమ్‌ను క్రమబద్ధీకరిస్తుంది. దాంతో కుదుళ్లు తేమగా మారుతాయి. చుండ్రు, దురద వంటి సమస్యలను తరిమేస్తాయి. తెల్ల జుట్టు సమస్యకూ మునగాకు చక్కని పరిష్కారం. ఇందులో ఉండే యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్ సి.. వెంట్రుకలు నెరవడానికి కారణమయ్యే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. మునగాకులో ఉండే బెహెనిక్, ఓలియిక్ ఆమ్లాలు.. జుట్టు ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. కుదుళ్లలో ఇన్‌ఫ్లమేషన్, ఇతర సమస్యల్ని తగ్గిస్తాయి.



# మార్కెట్


## ముంబైలో టెస్లా తొలి షోరూం.. నెల అద్దె ఎంతో తెలుసా..?

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత విపణిలోకి అడుగుపెట్టింది. ఇవాళ ఉదయం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ మేకర్ మ్యాక్సిటీ మాల్‌లో టెస్లా తన తొలి షోరూంను గ్రాండ్‌గా లాంఛ్ చేసింది. ఈ షోరూం కోసం బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ అద్దెకు తీసుకుంది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగానూ కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె (%వీశీత్ప్రశ్రీఎ =వత్%) చెల్లించనున్నారని తెలిసింది. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసినట్లు సమాచారం. మరోవైపు తొలిషోరూం కోసం టెస్లా సంస్థ వై మోడల్ కార్లను చైనాలోని షాంఘై నగరంలో గల తమ ఫ్యాక్టరీ నుంచి తీసుకొచ్చింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన వై మోడల్ కారు ధర పన్నులు, బీమా కలిపితే రూ. 48 లక్షలపైనే ఉండనుంది. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢిల్లీలోనూ రెండో షోరూంను ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని సమాచారం.




## నాలుగు రోజుల నష్టాలకు బ్రేక్.. 317 పాయింట్లు సెన్సెక్స్ జంప్..!

దేశీయ స్టాక్ మార్కెట్‌లో నాలుగు రోజుల తర్వాత మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. జూన్ నెలలో భారత దేశ ద్రవ్యోల్బణం 77 నెలల కనిష్ట స్థాయి 2.1శాతానికి తగ్గింది. ఈ క్రమంలో మార్కెట్‌లో అన్నిరంగాల్లో కొనుగోళ్లు కనిపించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,233.16 ఫ్లాట్‌గా మొదలైంది. ఈ తర్వాత కోలుకొని లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో 82,221.74 పాయింట్ల కనిష్టానికి పెరిగిన సెన్సెక్స్.. గరిష్టంగా 82,743.62 పాయింట్లకు చేరింది. చివరకు సెన్సెక్స్ 317.45 పాయింట్లు పెరిగి 82,570.91 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 113.50 పాయింట్లు పెరిగి 25,195.80 వద్ద ముగిసింది. అన్ని రంగాల సూచీలు ఫార్మా, ఆటో, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ 0.5-1 శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం పెరిగాయి. హీరో మోటోకార్ప్, సన్ ఫార్మా, బజాజ్ ఆటో, అపోలో హాస్పిటల్స్, శ్రీరామ్ ఫైనాన్స్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను నమోదు చేశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎటర్నల్, టాటా స్టీల్ నష్టపోయాయి. విస్తరణ ప్రణాళిక నేపథ్యంలో హీరో మోటోకార్ప్ షేర్లు 5 శాతం పెరిగాయి. ర్యాలీస్ ఇండియా షేర్లు 52 వారాల గరిష్టాన్ని తాకాయి. క్యూ 1లో లాభం దాదాపు రెట్టింపు అయిన విషయం తెలిసిందే. తేజస్ నెట్‌వర్క్స్ షేర్లు క్యూ 1లో నష్టాల నేపథ్యంలో షేర్లు 6 శాతం పడిపోయాయి. యూఎస్ పేటెంట్ సెటిల్‌మెంట్ లెక్సెల్వీ ప్రారంభానికి మార్గం సుగమం కావడంతో సన్ ఫార్మా షేర్లు దాదాపు 3శాతం పెరిగాయి. ఈస్ట్ సెంట్రల్ రైల్వే నుంచి ఆర్డర్లతో రైల్‌టెల్ కార్పొరేషన్ షేర్లు 2 శాతం పెరిగాయి. టాటా టెక్నాలజీస్ షేర్లు జూన్ త్రైమాసికంలో నికర లాభం 5శాతం పెరగడంతో షేర్లు 2 శాతం పెరిగాయి. బీఎస్ఈలో 140 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరాయి. ఇందులో ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్, నిప్పాన్ లైఫ్, హెచ్‌డీఎఫ్ ఏఎంసీ, గాడ్‌ఫ్రే ఫిలిప్స్, జిల్లెట్ ఇండియా, యూటీఐ ఏఎంసీ, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్, అనుపమ్ రసాయనన్, లారస్ ల్యాబ్స్, ఈఐడీ ప్యారీ, గ్లోబల్ హెల్త్, సియట్, జేఎం ఫైనాన్షియల్ ఉన్నాయి.






# పెద్ది నుంచి హెల్లల్లల్లో..సాంగ్ ప్రోమో విడుదల

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' పై రోజురోజుకీ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ క్రీడా ప్రధాన కథా చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. రేపు భోపాల్‌లో భారీ స్థాయిలో సంగీత వేడుక జరగనున్న నేపథ్యంలో చిత్రబృందం అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లలో' అనే పాటకి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. ఇందులో రామ్ చరణ్, శృతి హాసన్ స్టెప్పులకి ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇచ్చాయి. ఫుల్ సాంగ్ మార్చి 23న రానుంది. ఈ పాటకు ప్రముఖ గేయరచయిత అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని సమకూర్చారు. ఆయన సంగీతం అంటేనే ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. అందులోనూ ఇది ప్రత్యేక గీతం కావడంతో ఈ పాటపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రేపు జరగనున్న సంగీత వేడుకలో ఈ పాటను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ పాటలో ఇంకో కథానాయిక కూడా కనిపించనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఆమె ఎవరు అన్న విషయం మాత్రం చిత్రబృందం ఇంకా రహస్యంగానే ఉంచింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలో శివరాజ్ కుమార్, జగపతి బాబు, బొమన్ ఇరానీ, దివ్యేందు శర్మ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం ఇప్పుడు ప్రత్యేక గీతం వార్తతో మరింత చర్చనీయాంశంగా మారింది.





# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఐశ్వర్యారాయ్

సందడిగా జరిగే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐశ్వర్యారాయ్ ఎప్పుడూ హైలైట్‌గా నిలుస్తుంటారు. అయితే ఈసారి ఆమె ఈ వేడుకకు హాజరుకావడం లేదంటూ కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. వీటికి చెక్ పెడుతూ ఈ బ్యూటీ తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరారు. దీంతో కేన్స్‌లో చివరిరోజు ఐశ్వర్య సందడి చేయ నున్నట్లు తెలుస్తోంది. ఒక ప్రముఖ బ్రాండ్ తరఫున ప్రతి ఏటా కేన్స్ రెడ్ కార్పెట్‌పై హొయలొలికించే ఐశ్వర్య ఈసారి ప్రచార చిత్రాల్లో కనిపించకపోవడంతో రూమర్స్ మొదలయ్యాయి. ఆమెకు బదులుగా ఈసారి బాలీవుడ్ నటి అలియా వెళ్లారంటూ కథనాలు వచ్చాయి. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తాజాగా ఆమె ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించడంతో వాళ్లు సంబరప డుతున్నారు. ఈసారి ఈ కేన్స్ క్వీన్ ఎలాంటి లుక్స్‌తో మెస్మరైజ్ చేయనున్నారో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటిసారి 2002లో కేన్స్‌కు వెళ్లిన ఐష్.. అప్పటినుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేకమైన దుస్తులతో మెరుస్తూనే ఉన్నారు. గతేడాది కూడా భారతీయత ఉట్టిపడేలా చీరతో వచ్చిన ఆమె.. నుదుటిన సింధూరంతో అందరి దృష్టిని ఆకర్షించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు కేన్స్ వేదికగా తన లుక్‌తో మద్దతు ఇచ్చి సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు.




# వినాయక చవితికి జైలర్-2 ?

'టైగర్ కా హుకుం'.. అంటూ ముత్తువేల్ పాండియన్‌గా మరోమారు బాక్సాఫీస్ బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు రజనీకాంత్. ఆయన 'జైలర్'లో ఇదే పాత్రతో అందర్నీ అలరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ విజయవంతమైన సినిమాకి కొనసాగింపుగా 'జైలర్ 2' సిద్ధమైంది. నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించింది. మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్ తదితరులు ప్రత్యేక పాత్రలు పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాని వినాయక చవితి సందర్భంగా సెప్టెంబరు రెండో వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. దీని కోసం రెండు తేదీల్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లే ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్ని వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రానికి అనిరుధ్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తిక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.






# కంగనా మెడలో నల్లపూసల గొలుసు

## మరోమారు వార్తల్లో కంగనా రనౌత్

బాలీవుడ్ ఫైర్‌బ్రారడ్ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. అయితే ఈసారి ఆమె సినిమా, రాజకీయ వ్యాఖ్యలు లేదా వివాదాల కారణంగా కాదు. ఒక చిన్న వీడియో క్లిప్ కారణంగా ఆమె పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. గురువారం సాయంత్రం నుంచి కంగనాకు సంబంధించిన ఓ వీడియో ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతుండగా, అది అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియోలో కంగనా తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో కలిసి ఒక ప్రాంతం నుంచి బయటకు వస్తూ కనిపించింది. ఆమె ఎప్పటిలాగే సింపుల్‌గా, హుందాగా కనిపించినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించిన అంశం మాత్రం ఆమె మెడలో కనిపించిన నల్లపూసల గొలుసు ఇప్పుడు చర్చకు దారితీసింది. సాధారణంగా హిందూ సంప్రదాయంలో వివాహిత మహిళలు ధరించే ఈ మంగళసూత్రం కంగనా మెడలో కనిపించడంతో నెటిజన్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.కంగనా ఇప్పటివరకు తన పెళ్లికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అంతేకాకుండా గతంలో కూడా ఆమె తన వ్యక్తిగత జీవితాన్ని చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా మంగళసూత్రంతో కనిపించడం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారితీసింది. వీడియో సోషల్ మీడియా ఎ÷–లాట్‌ఫామ్‌లలో వైరల్ కావడంతో కామెంట్ల వరద మొదలైంది. 'కంగనా ఎవరికీ చెప్పకుండా పెళ్లి చేసుకుందా?', 'సీక్రెట్ వెడ్డింగ్ జరిగిపోయిందా?', 'మెడలో ఉన్న మంగళసూత్రం వెనుక అసలు కారణం ఏమిటి?' అంటూ నెటిజన్లు వరుస ప్రశ్నలు వేస్తున్నారు. మరికొందరు మాత్రం ఇది ఏదైనా సినిమా షూటింగ్ కోసం లేదా ఫోటోషూట్‌లో భాగంగా ధరించి ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు.




# ఓటిటిలోకి మోహన్ లాల్, మమ్ముట్టిల పేట్రియాట్

మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర కథానాయకులు మమ్ముట్టి, మోహన్‌లాల్ కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'పేట్రియాట్' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో పొలిటికల్ అండ్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే థియేటర్లలో విడుదలైన కొన్ని వారాలకే ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ5 ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా.. జూన్ 5 నుంచి ఈ సినిమాను డిజిటల్ ఎలాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జీ5 వెల్లడించింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ చిత్రం ఒకేసారి స్ట్రీమింగ్ కానుంది. మమ్ముట్టి, మోహన్‌లాల్ చాలా కాలం తర్వాత స్క్రీన్ షేర్ చేసుకోవడం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవగా, ఇందులో ఫహాద్ ఫాజిల్ ప్రధాన విలన్ పాత్రలో నటించారు. నయనతార, కుంచాకో బోబన్, రేవతి వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. నేషనల్ సెక్యూరిటీ, ప్రభుత్వ నిఘా నెట్‌వర్క్ మరియు అంతర్జాతీయ కుట్రల చుట్టూ సాగే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను థియేటర్లలో మిస్ అయిన వారు జూన్ 5 నుండి జీ5లో వీక్షించవచ్చు.

# సూర్య కరుప్పు..రికార్డు కలెక్షన్లు

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందించారు.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor,
MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published
at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com